ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

పతాకస్థాయిలో ప్రచారం

- తెదేపా తరఫున మంత్రుల రంగ ప్రవేశం
- ఓటర్లను నేరుగా కలవడంపై దృష్టి
- 26న ముఖ్యమంత్రి చంద్రబాబు.. వైకాపా అధినేత జగన్ ప్రచారం



20వ డివిజన్ తెదేపా అభ్యర్థి నాగసత్యనారాయణకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, చినరాజప్ప తదితరులు

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగర పాలక ఎన్నికల్లో ప్రచార పర్వం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు, నేతలు ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారంలో నిమగ్నమయ్యారు. తెలుగుదేశం పార్టీ తరఫున మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, చినరాజప్ప, జవహర్, అయ్యన్నపాత్రుడు తదితరులు మంగళవారం విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. వీరు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈనెల 26వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారానికి కాకినాడకు విచ్చేస్తారని చినరాజప్ప తెలిపారు. 26వ తేదీన వచ్చి 27న సీఎం తిరిగి వెళతారని చెప్పారు. ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం 20, 34, 49 డివిజన్లలో ప్రచారం చేశారు. ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప జగన్నాథపురం, ఆశోక్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. 35వ డివిజన్‌లో ఎమ్మెల్యే కొండబాబు స్వతంత్ర అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడంపై తెదేపా, భాజపా కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. మరో వైపు తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక్కో ఎమ్మెల్యేకు రెండు డివిజన్ల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి **(మిగతా 7లో)**



10వ డివిజన్‌లో వైకాపా అభ్యర్థి తరఫున ప్రచారంలో పాల్గొన్న ఆ పార్టీ నాయకురాలు లక్ష్మీపార్వతి



27వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి మాన్యం కృష్ణవేణి తరఫున కత్తెర గుర్తుతో కార్యకర్తల ప్రచారం

అన్ని డివిజన్లలో గెలిచి తీరాలి

- తెదేపా నేతలకు ముఖ్యమంత్రి స్పష్టీకరణ
- ఎన్నికల్లో పార్టీ కార్యాచరణపై టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం

ఈనాడు, కాకినాడ



కాకినాడ నగరపాలక ఎన్నికల్లో అన్ని డివిజన్లలో తెలుగు దేశం పార్టీ విజయం సాధించి తీరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు స్పష్టం చేశారు. నగర పాలక ఎన్నికలపై మంగళవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈమేరకు ఆయన పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నెగ్గుతామని భావించడం, నెగ్గడం వేరు వేరు అని పేర్కొన్నారు. తెదేపా, మిత్రపక్షమైన భాజపా పోటీ చేస్తున్న **(మిగతా 7లో)**

ఈవీఎంలపై శిక్షణ

కాకినాడ నగరపాలక ఎన్నికలకు ఈవీఎంల వినియోగంపై మంగళవారం రంగరాయ వైద్య కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల సిబ్బంది **-11లో**



ఆదరిస్తే.. అద్భుతమే!

- ఉన్నత పాఠశాలల్లో సత్ఫలితాలనిస్తున్న డిజిటల్ తరగతులు
- సగటు బోధనలో ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా
- సాంకేతిక సమస్యలు అధిగమిస్తే మరింత ముందడుగు



రాజోలు ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోధన

ఈనాడు, రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తున్న డిజిటల్ బోధన జిల్లాలో సత్ఫలితాలను సాధిస్తోంది. డిజిటల్ తరగతుల నిర్వహణలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో తూర్పు గోదావరి సగటున 51 గంటలు బోధన చేస్తూ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమం అమలులో చోటు చేసుకున్న కొన్ని లోటుపాట్లను అధిగమిస్తే విద్యార్థులకు మరింత చేరువ అవుతుంది. ఉన్నత పాఠశాలల్లో ఒక తరగతిని డిజిటల్‌గా మార్చేందుకు రూ.1.50 లక్షల మేరకు వ్యయం అవుతోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం భరిస్తుండగా మిగిలిన 30 శాతం అందించేందుకు ఎన్ఆర్ఐ లేదా దాతలు ముందుకొస్తే డిజిటల్ తరగతి గదిని మంజూరు చేస్తున్నారు. జిల్లాలో 486 ఉన్నత పాఠశాలలు ఉండగా ఇప్పటి వరకు 122 చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. మరో 66 పాఠశాలలకు 15 రోజుల కిందట **(మిగతా 7లో)**

విద్యార్థుల సంఖ్య పెరిగింది



మోరి జడ్పీ ఉన్నత పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో బోధన చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ సంవత్సరం పాఠశాలలో 120 మంది కొత్తగా చేరారు. ఈ విధానంలో విద్యా బోధన చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. డిజిటల్ తరగతుల నిర్వహణలో సాంకేతిక సమస్యలు వచ్చినప్పుడు నిపుణులు అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరంగా ఉంది.

-జాన కనకలింగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీ ఉన్నత పాఠశాల, మోరి

ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తాం



డిజిటల్ తరగతి గదుల నిర్వహణ, బోధనకు సంబంధించి డివిజన్ల వారీగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతాం. పాఠశాలల్లో దాతల సహకారంతో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. వారి సామర్థ్యాలు సైతం మెరుగుపడుతున్నాయి. సాధ్యమైనంత మేర అన్ని ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం.

-అబ్రహం, జిల్లా విద్యాశాఖాధికారి

24న జాబ్ మేళా

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన రాజమహేంద్రవరం, ధవళేశ్వరం క్వాయర్ బోర్డు వద్ద జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నోవ్‌సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నేతృత్వంలో బ్రాంచి రిలేషన్‌షిప్ అసోసియేట్ ఉద్యోగం నిమిత్తం డిగ్రీ అర్హతతో స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. అలాగే బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఉద్యోగం నిమిత్తం డిగ్రీ, బీఎఫ్ఎస్ఐ, టెలికాం, ఎఫ్ఎంసీజీలో మూడు సంవత్సరాలు అనుభవం కలిగిన స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. ప్రకటించిన తేదీల్లో ఆసక్తి గల వారు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో ముఖాముఖీలకు హాజరుకావాల్సిందిగా కోరారు.

ఆటా అవార్డుకు ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డు టీచర్స్ అసోసియేషన్(ఆటా) అందజేసే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు రాజమహేంద్రవరం నగరానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. స్థానిక ఆర్‌సీఎం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఈమని సత్యనారాయణమూర్తి తెలుగు బాషా బోధనలో చేసిన విశిష్ట సేవలకు గాను ఎంపిక చేయడం జరిగింది. అలాగే నివేదిత కిశోర్ విహార్ ఎయిడెడ్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల వరాహగిరి కృష్ణ మోహన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. భద్రాచలంలో అక్టోబర్‌లో జరిగే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో అవార్డులను అందజేయనున్నట్లు ఆటా అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 10న గౌడ/ శెట్టిబలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

✤ గౌడ/శెట్టిబలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 10న పరిచయ వేదిక నిర్వహిస్తుంది.

✤ **వేదిక** : రివర్‌బే టార్పెడో డెక్ ఫంక్షన్ హాల్, గౌతమ్ ఘాట్ దగ్గర, రాజమహేంద్రవరం.

✤ వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

✤ **మరిన్ని వివరాలకు సంప్రదించండి** : ఈనాడు ఆఫీస్, డోర్ నెం. 6-5-5, ఇన్నీస్‌పేట్, శ్యామల టాకీస్ ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్స్ : 8008551135, విశాఖపట్నం : 8008550215, కాకినాడ : 8008550135, భీమవరం : 8008550136, తాడేపల్లిగూడెం : 8008551136, ఏలూరు : 7995002796, విజయవాడ : 8008003509. వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

CLASSIFIEDS

BUSINESS SERVICES

సోనామసూరి బియ్యం (Long Grain) పారాబాయల్డ్ -5% నూకలు - నెలకు 600 టన్నులు 6 నెలలోగా సప్లై చేయగలవారు సంప్రదించండి. E-mail: panarolls@gmail.com

BUSINESS OFFER

అద్భుత అవకాశం, ప్రముఖ న్యూట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, అందరూ అర్హులే, చలపతిరావు ✆ 93470 63794.

శ్రీశైల ఆయుర్వేద ఫార్మశీ వారిచే ఆయుర్వేద వైద్యం మరియు క్లినిక్‌లు పెట్టుకొనుటకు ఆసక్తిగలవారు అన్ని మండలాల నుండి సంప్ర॥ ✆ 78935 85777, 79952 28616.

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

LED
ఫ్లడ్ లైట్స్/స్ట్రీట్ లైట్స్ ట్యూబ్ లైట్స్ తక్కువ ధరలో అత్యుత్తమ నాణ్యతతో
2 సం॥ల గ్యారంటీ
చేపలు, రొయ్యల చెరువులకు హై ఫోకస్ ఫ్లడ్‌లైట్స్ కలవు
Manufactures:
Orange Technologies,Hyd
Cont: 95058 35975, RJY

EDUCATION

WANT to become owner of a School? Sanskriti Global Preschool is offering Franchisee. Investment 3 to 6 Lacs★, Good Returns. Contact: 99893 36129/ 84660 49123.

DISTANCE EDUCATION

ONE ATTEMPT/ 10th, Inter, Degree/ PG, BA, B.Com., B.Sc., MA, M.Com., M.Sc., MBA, Diploma, B.Tech. V.V.Academy, Rjy. ✆ 0883 2480135, 81212 19635.

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

REAL ESTATE

FLAT FOR SALE

26 లక్షలకే ఫ్లాట్. మోరంపూడి సెంటర్‌లో 2 BHK, 1050 Sft. లిఫ్ట్, కార్ పార్కింగ్, అన్ని సదుపాయాలతో W/F ఫ్లాట్ బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకం. సంప్ర॥ 93941 23694.

కాకినాడ, RTO ఆఫీసుకు అతిదగ్గరలో 100 అ॥ల రోడ్డుకు చేర్చి అన్నివసతులతో కూడిన అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మొత్తముగా గాని/ విడివిడిగా గాని అమ్మకమునకు కలవు. ✆ 99123 45888.

HOUSE FOR SALE

కాకినాడ – వలసపాకల మెయిన్‌రోడ్‌కు దగ్గరలో వీర్రాజు గారి హాస్పిటల్ వీధిలో ఈస్ట్/ నార్త్ కార్నర్ గల ఇల్లు అమ్మబడును. Cont. Cell: 95732 61819.

LAND FOR SALE

2.67 సెంట్లు స్థలంలో లక్ష SFt గల గోడౌన్స్‌తో కూడిన వాణిజ్య సముదాయం సోమేశ్వరంయందు ఎస్సార్ పెట్రోల్‌బంకు ప్రక్కన అమ్మకంనకు కలదు. @ 5.50 Cr సంప్ర: ✆ 70130 74801, 84990 51117.

రాజమండ్రి – భూపాలపట్నంలో తారు రోడ్డుకు దగ్గరగా 3 ఎకరముల జీడిమామిడి తోట అమ్మబడును. సంప్ర: 96182 17658 & 94905 65818.

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... RJY నన్నయ్య యూనివర్శిటీకి అతి దగ్గరలో 50 వేలు కట్టి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకోండి. మిగిలిన పేమెంట్ నెలనెలా కట్టుకునే సువర్ణావకాశం. M.N.Rao. ✆ 93901 15555, 73829 28298.

కాకినాడ, నడకుదురు DTCP Layoutలో అతి తక్కువ, ధరకే ఇండ్ల స్థలములు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్, అర్జెంట్ సేల్. సెల్: 99129 81129, 83414 14646.

కాకినాడ, చీడిగలో అతి తక్కువ ధరకే ఇండ్లు మరియు ఇండ్ల స్థలము కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్. ✆ 83414 14646, 99129 81129.

రామచంద్రపురం సోమేశ్వరం ఎస్సార్ పెట్రోల్‌బంకు ప్రక్కన మూడు బిట్లు వేలసి A.C 1.22 సెంట్లు @ 27.50 లక్షలు సంప్ర: ✆ 84990 51117, 70130 74801.

RJY పరిధిలో "దివాన్‌చెరువు", BVC కాలేజ్ ఎదుట, రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు, 100% లోన్ సౌకర్యం, Spot రిజి॥ కలవు. ✆ 98668 61196.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్. ✆ 84639 95599.

ఫ్లాష్... ఫ్లాష్... వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

కాకినాడ To కత్తిపూడి రోడ్‌కు కొత్తగా వేసిన బైపాస్‌రోడ్‌కు ఆనుకుని కత్తిపూడి నందు స్థలములు అమ్మకమునకు కలవు. (కమర్షియల్‌కి అనువైనవి). ✆ 99488 88883

సామర్లకోట, పిఠాపురం మెయిన్‌రోడ్, జల్లూరులో తారు రోడ్లు, డ్రెయిన్లు, ఎలక్ట్రిసిటీ, ఫుల్ సెక్యూరిటీతో కూడిన DTCP అప్రూవ్ లేఅవుట్ స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 91339 00064.

REPAIRS

LED, LCD లు, A/C లు, ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్సు అన్ని కంపెనీలు సీ॥ టెక్నీషియన్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD". శ్రీ బాలాజీ ఎలక్ట్రానిక్స్: 74163 46036.

SECONDS SALE

రన్నింగ్‌లో ఉన్న త్రీ ఫ్లేవర్స్ సోడా మెషిన్, చెరుకు రసం మెషిన్, కోన్ ఐస్‌క్రీమ్ మెషిన్, ఫ్రీజర్, కౌంటర్స్, జిరాక్స్ సంబంధించిన అన్ని మెషిన్స్ విడివిడిగా అమ్మబడును. ✆ 97059 46675, 85006 90725.

JOBS

Part/ Full Time Job Works available for details. Contact: 7995824166, 8309094938.

JOB FOR YOU. Urgently Required Males (Age below 27) for Reputed Office. Earnings upto 15,000/- Free Accommodation. Q: Inter/ Degree/ B.Tech/ ITI Etc... ✆ 91003 60506.

Wanted Sales Executives to work in Spectra pipes & Fittings. Experienced candidates call : 7032977887. mail : ap@msgroup.in

WANTED A.C, LED, Washing Machine Technician for East & West Dist. Qul: I.T.I, Diploma Electronics & Related Subjects. ✆ 79899 97441.

చిన్నపిల్లల ఆసుపత్రినందు NICUలో పనిచేయుటకు ANM/GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు కావలెను. సిద్ధార్థ చిల్డ్రన్స్ క్లినిక్, కాకినాడ. ఫోన్: 2364858, 94406 94269.

రాజమండ్రి, T.నగర్‌లోని శ్రీ దేవి సంతోషి మిల్క్ డెయిరీ నందు పనిచేయుటకు యువతి, యువకులు విద్యార్హత లేదు కావలెను. Cont. Cell: 92466 55005, 92465 50443.

సరైన ఉద్యోగం కోసం సమయం & డబ్బు వృథా చేస్తూ అలసిపోయారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఖచ్చితంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. RJY-91777 54681, KKD-84999 03308.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

రాజమండ్రి ప్రముఖ విద్యా సంస్థల్లో స్కూలు బస్సుల్లో పనిచేయుటకు క్లీనర్లు కావలెను. సం॥ 98496 39981.

రాజమండ్రి హాస్టల్‌నందు పనిచేయుటకు వంట మనిషి (Male) కావలెను. భోజనం + వసతి ఉచితం. పోస్టల్ కాలనీ, రాజమండ్రి. Cont: 99124 11143.

రాజమండ్రి ఆటోకన్సల్టెన్సీలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & అకౌంటెంట్ (F) లేడీ కావలెను. Cont: 93922 66888, 93922 77888.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

AP ఇండస్ట్రియల్ జిల్లాలవారీగా ఉద్యోగాలు బి.టెక్ (ME, EEE) డిప్లొమా ఐటిఐ ఆల్ 10th, ఇంటర్, డిగ్రీ. వ: 30 లోపు, జీ: 10 to 15 వేలు, రూ+ భో. సౌకర్యం. అర్హతకల్గినవారు మీ పూర్తి అడ్రస్‌ను SMS మాత్రమే చేయగలరు. ✆ 98483 48684.

OPDSS సెక్యూరిటీ ద్వారా తుని, కాకినాడ, పెద్దాపురం, కడియం, రావులపాలెం, విజ్జేశ్వరం నందు ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 94418 37680.

రాజమండ్రి, కోరుకొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMలలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

రాజమండ్రి, రిలయన్స్ (CDA) ఆఫీస్‌లో జాబ్ చేయుటకు యువతులు (F) కావలెను. Age: 18 to 26 సం॥, Quf: 10th to డిగ్రీ, జీ: 6 to 11 వేలు. ✆ 91103 29751, 96761 36315.

అన్నవరం, రాజమండ్రి, విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్ పవర్‌ప్లాంట్స్, కూల్‌డ్రింక్స్, పేపర్‌మిల్స్, స్టీల్‌ప్లాంట్స్ మొ॥ లి॥ కంపెనీలో M.Sc., B.Sc., బిటెక్, డిప్లొమో, టాలీ కావలెను. హెల్పర్స్ కావలెను. జీ: 12 to 19 వేలు. ✆ 95536 60315, Rjy.

రెస్టారెంట్‌నందు పనిచేయుటకు వెయిటర్స్, క్లీనర్స్, లేడీ వర్కర్స్ (హౌస్‌కీపింగ్) కావలెను. భార్యాభర్తలకు ప్రాధాన్యత. Contact Cell: 98669 86666.

PR గ్రూప్‌కి 9th, 10th, ఇంటర్ చదివిన 25 సం॥లోపు యువకులు, సూ॥వైజర్స్, మేనేజర్స్‌గా కావలెను. జీ॥ ట్రైనింగ్‌లో 9 వేలు, భోజనం + రూం ఫ్రీ. ప॥గో॥జిల్లా సంప్ర॥ 96428 56051.

RJY, దానవాయిపేట, న్యూ సాయిసూర్య టిఫిన్స్‌లో పార్ట్‌టైం/ ఫుల్‌టైంగా టిఫిన్ మాస్టర్స్ & పార్సిల్ కౌంటర్‌లో పనిచేయుటకు (M/F) కావలెను. Cont: 88857 23346.

Smart Life Capitals, రాజమండ్రి, కాకినాడ, పెద్దాపురంలో పనిచేయుటకు పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ టెలికాలర్స్ (F) కావలెను. Cont. Cell: 86886 13505.

పెద్దాపురం, శ్రీ లలితా రైస్‌మిల్‌నందు పనిచేయుటకు BULL డ్రైవర్స్ కావలెను. సంప్రదించవలసిన నెంబర్: 94941 54551.

రాజమండ్రి, జాంపేట, Airtel షోరూంనందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ & ఆఫీస్ స్టాఫ్ కావలెను. ✆ 77320 17195, 95159 33778.

రాజమండ్రి, వైజాగ్‌లో గల హాస్టల్‌నందు పనిచేయుటకు వంట మనుషులు కావలెను. ✆ 91601 31444.

నిరుద్యోగులకు శుభవార్త! యాడ్ ఏజెన్సీ కంపెనీలో పనిచేయుటకు బాయ్స్ కావలెను. అర్హత: 10th + 2 నెలకి రూ. 10 నుండి 20 వేలు. వెంటనే సంప్ర॥ ✆ 95532 54704, 70137 92444.

వంటమనిషి కావలెను. కాకినాడ, భానుగుడి ఏరియా దగ్గరలో గల డాక్టరు గారి ఇంటినందు వంట చేయుటకు వంట మనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం. కాకినాడ స్థానికులు మాత్రమే సంప్రదించండి. సెల్: 92466 94517, 91770 87777.

కాకినాడ త్రివేణి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో పనిచేయుటకు GNM, ANM చేసిన నర్సులు, డెంటల్ చైర్‌సైడ్ అసిస్టెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఇంటర్వ్యూ: ఆగస్టు 23, 24 తేదీలలో ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు. అడ్రస్: 2-16-1, కనకదుర్గ గుడి ఎదురుగా, శిరంగువారి వీధి, వెంకట్‌నగర్, ఆదిత్య స్కూల్ వద్ద, కాకినాడ. సెల్: 91770 87777.

DRIVERS

కారు డ్రైవర్లు కావలెను. అనుభవం కలిగి ఉండవలెను. సమీర ఆగ్రో ఇండస్ట్రీస్, నరేంద్రపురం. ✆ 96031 95383, 89784 87246, 93908 11822.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం + 30 క్షేత్రాలు, సెప్టెంబర్ 15న AC యాత్ర, సెప్టెంబర్ 4న గోవాసిటీ + కర్ణాటక శ్రీరంగపట్నం + 20 క్షే॥ AC యాత్ర. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

నాబ్‌కాన్స్ సేవలు అభినందనీయం

ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో నాబార్డు కన్సల్టెన్సీ సర్వీసెస్ (నాబ్‌కాన్స్) ద్వారా గిరిజనులకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. స్థానిక పీఎంఆర్‌సీలో మంగళవారం 8 ఐటీడీఏలకు సంబంధించి జోనల్ స్థాయి నాబ్‌కాన్స్ బృంద సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ నాబ్‌కాన్స్ గిరిజన సంక్షేమశాఖకు గిరిజన ఉప ప్రణాళిక అమలు, నిధుల వినియోగం, తదితర అంశాలను పరిశీలిస్తుందన్నారు. ఈ బృందం ఇటీవల దేవీపట్నం మండలంలో పోలవరం నిర్వాసితులకు సంబంధించి పునరావాసం, రీ సెటిల్‌మెంట్‌కు చర్యలు చేపట్టిందన్నారు. గిరిజన సాధికారిత, ఆరోగ్యం, పోషకాహారం, విద్యకు సంబంధించిన అంశాల్లో అధికారులు కీలకపాత్ర పోషించాలన్నారు. సమగ్ర శిశు అభివృద్ధిసేవలు, ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా గిరిజనుల్లో చైతన్యం తీసుకురావచ్చన్నారు. వ్యవసాయపరంగా గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ పాటుపడుతుందన్నారు. ఏజెన్సీలో చేపట్టాల్సిన పలు సంక్షేమ, అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో నాబ్‌కాన్స్ సమన్వయాధికారి జి. నాగభూషణం, ఉపాధ్యక్షుడు మల్కిత్‌సింగ్, అరుణకుమార్ బృంద సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీవో దినేష్‌కుమార్

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. **3-59** పై॥

★ గోదావరి జోన్ రైతు ధర రూ. **3-59** పై॥

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,000
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కంటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	88-00
రిటైల్ లైవ్	103-00
డ్రెస్డ్	144-00
స్కిన్‌లెస్	170-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కంటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	390	63-70 కౌంట్ -	310
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	380	73-80 కౌంట్ -	290
30 కౌంట్ -	450	46-47 కౌంట్ -	370	83-90 కౌంట్ -	270
32 కౌంట్ -	430	50 కౌంట్ -	360	93-100 కౌంట్ -	250
40 కౌంట్ -	410	51-60 కౌంట్ -	330		



కాకినాడలో నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు, సంఘ నాయకులు

డిమాండ్ల సాధనకు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ల పిలుపుమేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల సమ్మెజరిగింది. కాకినాడ మెయిన్‌రోడ్డులోని ఎస్‌బీఐ శాఖ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పలు బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫోరం నాయకుడు ఆదినారాయణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను తిరిగి ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నిస్తున్న ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలి. బ్యాంకులకు రుణాలు చెల్లించకుండా ఎగ్గొట్టిన పారిశ్రామికవేత్తలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులకు వారానికి ఐదురోజుల పనిదినాలు కల్పించాలని, వేతన సవరణ వెంటనే చేపట్టాలని, మా హక్కులను కాలరాస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బిల్లులను ఉపసంహరించుకోవాలని, బ్యాంకుల్లో ఖాళీలు భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.త్రిమూర్తులు, ఎస్.రాజేంద్రప్రసాద్, ఎన్‌కే జాన్, కేఎస్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన చైతన్యయాత్ర మంగళవారం కాకినాడకు చేరుకుంది. పిఠాపురం మీదుగా కాకినాడ గ్రామీణ మండలం, సర్పవరం కూడలి నుంచి ఈ చైతన్యయాత్ర కాకినాడకు చేరి స్థానిక బాలాజీచెరువు కూడలిలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణం చెల్లింపులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో మీసాల సత్యనారాయణ, బి.విశ్వనాథరెడ్డి, బీవీ చంద్రశేఖర్, జయసింహ, అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

బాలాజీ చెరువు సెంటర్(కాకినాడ): కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)లో బుధవారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి...

ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం
గుండె వ్యాధులు	3	చర్మ, సుఖ వ్యాధులు	14
మెడికల్	4	చిన్నపిల్లలు	15
యూరాలజీ	5	చెవి, ముక్కు, గొంతు	16
ఛాతి, టీబీ	5ఎ	దంత సంబంధ సమస్యలు	17
ఎముకులు	9	నేత్ర సంబంధ సమస్యలు	18
జనరల్ సర్జరీ	10	కేన్సర్	64
సైకియాట్రి	10ఎ	ఫిజియోథెరపి	65
గర్భిణులు	11ఎ	నొప్పి నివారణ చికిత్స	66
స్త్రీ వ్యాధులు	11బి	ఏఆర్‌టీ ప్రసూతి	67

జీజీహెచ్‌లో వివిధ వైద్య సేవల మార్గ నిర్దేశానికి పర్యవేక్షణాధికారి భవంతి కింది అంతస్తులో సహాయ విభాగం ఉంది. రోగుల సహాయకులకు నామమాత్రపు ధరతో మధ్యాహ్న భోజన వసతి సుభోజనం పేరిట సర్జికల్ విభాగం వద్ద అందుబాటులో ఉంది. వార్డులు, ఇతర వైద్య సేవలందించే ప్రదేశాలలో అక్కడి సిబ్బంది లంచం కోరడం, ఇతర సమస్యలను నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు 98499 03871, 0884-2302003, 0884-2302158, 0884-2302002 నెంబర్లలో సంప్రదించవచ్చు. అమర్‌నాథ్ యాత్రికుల కోసం ఇచ్చే వైద్యధ్రువీకరణ పత్రాలను సోమవారం నుంచి శనివారం మధ్య కార్యాలయ పనివేళల్లో మంజూరు చేస్తారు.

జానపద కళలు జాతికి వెలుగులు

● వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది ● సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

రాజానగరం, న్యూస్‌టుడే: జానపద కళారూపాలు మన అస్తిత్వాన్ని ప్రపంచానికి తెలియజేసే వెలుగులని వాటిని పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ప్రముఖ సినీ జానపద గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విశ్వవిద్యాలయంలోకి వస్తే అమ్మఒడిలోకి వచ్చినట్లు ఉందన్నారు. ఆధునిక సమాజంలో గొప్పగా చెప్పుకుంటున్న సాహిత్యానికి, సంస్కృతికి మూలం జానపదం అన్నారు. ఎన్నో విప్లవాలకు జానపద పాటలే ఆయుధాలుగా నిలిచాయన్నారు. వీసా లేకుండా విశ్వాన్ని చూపించేది పుస్తకమని అటువంటి పుస్తకాలను ప్రేమించాలని విద్యార్థులకు సూచించారు. విజ్ఞానం, కవిత్వం, సాహిత్యం గ్రంథాలలో బందీలుగా లేవని పల్లెల్లో నివసించే జానపదుల వద్ద పదిలంగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయినా అ.. ఆ.. లు విడిపోలేదన్నారు. అధికార మార్పిడేగాని తెలుగు నుడికారంలో మార్పు లేదన్నారు. జానపద గేయంలో కేవలం శృంగారమే కాకుండా, సుఖం, దుఖం, ఆహ్లాదం, ఆవేదన అన్నింటికీ మించి కన్నీటిని రప్పించే, మానవత్వాన్ని మేలుకొలిపే గేయాలు చాలా కనిపిస్తాయన్నారు. నన్నయ నుంచి సినారె వరకు ఏ సాహిత్యం చూసినా అన్నింటికీ మూలం జానపదమేనన్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య ముత్యాలునాయుడు మాట్లాడుతూ బాల్యం నుంచి కలం పట్టిన గొప్ప జానపద కళామూర్తి అశోక్‌తేజ అన్నారు. ఆయన రచించిన అమరావతి గేయాన్ని నన్నయ విశ్వవిద్యాలయానికి అంకితమివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. సదస్సు కన్వీనర్ డా.తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ జానపద విజ్ఞాన పరిరక్షణకు యువత నడుం బిగించాలని ఈ తరం రేపటి తరానికి వారధిగా ఉండి ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను, కళలను ఇటువంటి సదస్సుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ లక్ష్యంతోనే ఆంధ్ర జానపద విజ్ఞాన పరిషత్తును నెలకొల్పామన్నారు. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. అనంతరం ఉభయగోదావరి జిల్లాలకు చెందిన వివిధ జానపద కళాకారులను సత్కరించారు. అంతకుముందు వీరనాట్యం, డప్పు నృత్యం, గరగ నృత్యంతో ఆయా కళాకారులు ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపల్స్ డా.ఎ.మట్టారెడ్డి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, డీన్‌లు పి.సురేష్ వర్మ, పి.వెంకటేశ్వరరావు, ఈసీ సభ్యురాలు డా.పి.విజయ నిర్మల, రిజిస్ట్రార్ టి.మురళీధర్, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డా.ఎన్.కిరణ్‌చంద్ర, డా.టి.వాసు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అశోక్‌తేజను సన్మానించిన వీసీ ముత్యాలనాయుడు, సిబ్బంది



గరగ నృత్యాలు



వీరనాట్యాలు

జానపద వాఙ్మయ మ్యూజియం ఏర్పాటు చేయాలి

జానపద కళారూపాల పరిరక్షణకు జానపద వాఙ్మయ మ్యూజియంను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సినీ, జానపద గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుభాషనే కాపాడుకోలేని పరిస్థితుల్లోకి వెళ్తున్నామన్నారు. తెలుగును, జానపదాలను కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే చాలా జానపద కళలు కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేసి పూర్వీకుల కళారూపాలను, కళలను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుని ముందు తరాల వారికి అందజేయాల్సి ఉందన్నారు.

అమరావతి గేయం విశ్వవిద్యాలయానికి అంకితం

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై నమో నమో జనని ఆంధ్రప్రదేశ్ నమః ధరణికోట అమరావతి నమః అంటూ నవ్యాంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల విశిష్టతను తెలుపుతూ తాను రాసిన అమరావతి గీతాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అంకితం చేస్తున్నానని ప్రముఖ సినీ, జాపనద గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ గీతంలో తెలుగువారి చరిత్ర, సంస్కృతితో పాటు ఆయా జిల్లాల్లో ఉన్న ప్రత్యేకతను, వారసత్వ సంపదను తెలుగు వారి పౌరుషపరాక్రమాలను, సాహితీవేత్తల కృషిని, వారి సంస్కరణలను ప్రధానాంశాలుగా తీసుకుని ఈ పాటను రాశానన్నారు. పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా నన్నయ భారతాన్ని రాజరాజనరేంద్రునికి అంకితమిచ్చిన రోజు కూడా ఇదే రోజు కావడం అదే రోజున అమరావతి గేయాన్ని విశ్వవిద్యాలయనాకి అంకితం చేస్తున్నట్టు సుద్దాల ప్రకటించడం విశ్వవిద్యాలయ చరిత్రలో ఒక చారిత్రక ఘట్టంగా మిగిలిపోతుందని ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలు నాయుడు కొనియాడారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

శంఖవరం, న్యూస్‌టుడే : ఆసుపత్రిలోని రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి రిఫరల్ ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. మండలంలోని కత్తిపూడి పంచాయతీ పరిధిలోని సీతంపేట గ్రామ శివారునున్న రిఫరల్ ఆసుపత్రిలోని క్షయ, కుష్టు యూనిట్లను జిల్లా క్షయ నివారణాధికారి వి.వెంకట్రావుతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. క్షయ వ్యాధిని ఆరంభంలోనే గుర్తించి డాట్స్ విధానం ద్వారా చికిత్స అందించాలని, తద్వారా నివారించవచ్చన్నారు. గడిచిన పది పరీక్షల ఫలితాల్లో పదికి 10 పాయింట్లు 26 మంది విద్యార్థులు సాధించడంతో రిఫరల్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఛైర్మన్ స్లెస్సర్‌బాబును అభినందించారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకుని, వైద్యసేవల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ పల్లా జయప్రసాద్, సెక్రటరీ రాజగోపాల్, కోఆర్డినేటర్ ప్రవీణ్‌దాస్, మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రోగుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న జేసీ-2

చలనచిత్రాలు **తిరుమల** - దర్శకుడు, **వీర్‌కమల్‌**- నిన్నుకోరి, **ఆనంద్‌**- లై, **అంజని** - నక్షత్రం, **సంగీత్‌**- నేనే రాజు నేనే మంత్రి, **గీత్‌**- ఆనబెల్‌, **దేవీస్క్రీన్‌ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీ స్క్రీన్‌ 2**- ఫిదా, **దేవీస్క్రీన్‌ 3**- గౌతమ్‌నంద, **శ్రీప్రియ**- ఆనందోబ్రహ్మ, **పద్మప్రియ** - జయ జానకి నాయక, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- ఆనందోబ్రహ్మ, **లక్ష్మి** - ఆనబల్‌, **మయూరి** - డీజే(దువ్వాడ జగన్నాథమ్‌), **సత్యగౌరి** - పెర్‌ఫ్యూమ్‌ గర్ల్‌.

కాకినాడ నగరం

నిన్నటి రైతు బజారు ధరలు

టమోటా-40, వంకాయలు-24, బెండకాయలు-26, బీరకాయలు-24, దొండకాయలు-26, కాకరకాయలు-16, పచ్చిమిరప-32,48 క్యాబేజీ-32, క్యారెట్‌-40,50 బీట్‌రూట్‌-26, చిక్కుడు-72 గోరుచిక్కుడు-26, దోసకాయ-14, ఆనపకాయ-15,12 ఉల్లి- 21,20, బంగాళాదుంపలు-11,15,అల్లం-60,50

17వ డివిజన్‌ సమీక్ష — పురాతన కట్టడాలకు నిలయం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే

నగరంలో 17వ డివిజన్‌కు చారిత్రక ప్రసిద్ధి ఉంది. జగన్నాథపురంలో గల ఈ డివిజన్‌ ప్రాంతంలోనే పలు పురాతన కట్టడాలున్నాయి. ఇక్కడే పలు ప్రసిద్ధిగాంచిన విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. దాంతో ఈ ప్రాంతమంటే నగరంలో అందరికీ సుపరిచితమే.

ముఖ్యమైన ప్రాంతాలు...

ఏసువారి వీధి, దొరసాని వారి వీధి, పాత ఆస్పత్రి వీధి, గుడిమెట్ల వారి వీధి, కొప్పాడవారి వీధి, కోటిస్తంభం వీధి, కెనాల్‌ రోడ్డు, గాంధీ సెంటినరీ వీధి, చోడిపిల్లి వారి వీధి, మైలాలవారి వీధి, పురంవారి వీధి, జోగావారి వీధి, శివాలయం, వలందపేట, భూపతివారి వీధి, మార్కెట్‌ వీధి.

డివిజన్‌ వివరాలు

జనాభా	:	5,906
పురుషులు	:	3,104
మహిళలు	:	2,802
ఓటర్లు	:	4147
పురుషులు	:	2,090
మహిళలు	:	2,057

ప్రధాన అంశాలు...

డివిజన్‌లో 1764లో నిర్మించిన సీఎస్‌ఐ ప్రార్థనా మందిరం ఉంది. ఈ చర్చికి విక్టోరియా మహారాణి పెద్ద గంటను బహూకరించింది. ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన సెంటాన్స్‌, గాంధీ సెంటినరీ పాఠశాలలు ఇక్కడ ఉన్నాయి. ఇందిరా ప్రియదర్శినీ రిఫరల్‌ 30 పడకల ఆస్పత్రి, అగ్నిమాపక కేంద్రం, రాష్ట్ర మత్స్య పరిశోధనా కేంద్రం, వంటి పలు సంస్థలు ఈ డివిజన్‌లో కొలువుదీరాయి.



జగన్నాథపురంలో పురాతన సీఎస్‌ఐ చర్చి

రాజకీయ పరిస్థితులు...

ఈ డివిజన్‌ను బీసీ జనరల్‌కు కేటాయించారు. ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ఉంటారు. కాపులు, బ్రాహ్మణులు, వైశ్యుల జనాభా అధికం. తదుపరి స్థానంలో మత్స్యకారులు, ఇతరులుంటారు.

సమస్యలు...

డివిజన్‌లో ప్రస్తుత అవసరాలకనుగుణంగా రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉంది. కాలువ వ్యవస్థను ఆధునికీకరించాలి. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలి.

ప్రధాన డిమాండ్‌...

డివిజన్‌లో గల 30 పడకల ఆస్పత్రిల్లో సేవలను మెరుగుపర్చాలి. ఈ ప్రాంతంలో బాలురకు ఉపయోగపడేలా ప్రభుత్వ జూనియర్‌ కళాశాలను ఏర్పాటు చేయాలి.

18వ డివిజన్‌ సమీక్ష — ఆత్మీయత... ప్రశాంతత

కాకినాడ నగరం, న్యూస్‌టుడే

నగరంలో జగన్నాథపురంలో గల 18వ డివిజన్‌ ప్రాంతం సామరస్యానికి, శాంతియుతానికి నిలయంగా పేరుంది. ఇక్కడ వివిధ కులాలకు చెందిన ప్రజలు ఐకమత్యంతో కలిసి జీవిస్తారు. ఆత్మీయంగా పలకరించుకుంటారు. దాంతో ఎప్పుడూ ఈ ప్రాంతం ప్రశాంతతతో ఉంటుంది.

ముఖ్యమైన ప్రాంతాలు...

తూరంగిపేట, బడేసిమ్మన్నపేట, మరిడమ్మపేట, చింతకాయలవారి పేట, వలందపేట, ఆదంవారి వీధి, నాయకర్‌ వీధి, కోరుకొండవారి వీధి, ఎరుపల్లి వారి వీధి, కోరుమిల్లి వారి వీధి, భూపతివారి వీధి, మైలపల్లి వారి వీధి తదితర ప్రాంతాలున్నాయి. ఈ ప్రాంతాల పరిధిలోనే డివిజన్‌ విస్తరించి ఉంది.

ప్రాముఖ్యతలు...

డివిజన్‌లో నూకాలమ్మ ఆలయం ఉంది. బాపనమ్మ ఆలయం, రామాలయం, మరిడమ్మ తదితర ఆలయాలున్నాయి. డివిజన్‌లో పలు చర్చిలున్నాయి. ఆయా పండగలను అంతా కలిసిమెలిసి జరుపుకొంటారు.

ఇదీ గత అభివృద్ధి...

బడేసిన్నమ్మపేటలో కాలువను పూడ్చి వీధిగా ఆధునికీకరించారు. రూ.30 లక్షలతో సామాజిక భవనాన్ని నిర్మించారు. ప్రాథమిక పాఠశాల భవనంపై ఎస్‌ఎస్‌ఏ నిధులతో రెండు అదనపు గదులను నిర్మించారు. మైలపల్లివారి వీధి, బొడ్డువారి వీధి, ఆదంవారి వీధులలో సీసీ రోడ్లు, కల్వర్టులు నిర్మించారు.



తూరంగిపేటలో పాఠశాల భవనం

డివిజన్‌ వివరాలు:

జనాభా	:	6,653
పురుషులు	:	3,227
మహిళలు	:	3,426
ఓటర్లు	:	3,948

సమస్యలు...

అసంపూర్తిగా మిగిలిన సామాజిక భవనాన్ని పూర్తి చేయాలి. తూరంగిపేటలో సామాజిక భవనం చుట్టూ ప్రహరీ నిర్మించాలి. దాదాపు అన్ని పేటలలో గల రోడ్లు పల్లంగా ఉన్నాయి. వాటిని ఎత్తు చేయాలి. మార్కెట్‌ వీధిలో రోడ్డులో వేయాలి.

ప్రచార పర్వం

కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారం వాడవాడలా హోరెత్తుతోంది. ఆయా డివిజన్ల అభ్యర్థులను వెంటబెట్టుకుని ప్రధాన పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. మా అభ్యర్థి చాలా సౌమ్యుడు..మీకు నిరంతరం అందుబాటులో ఉంటారు..ఓటేసి గెలిపించండి అంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

- న్యూస్‌టుడే, కాకినాడ బృందం



1వ డివిజన్‌ తెదేపా అభ్యర్థి పేరాబత్తుల లోవబాబుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ నరసింహం, ఎమ్మెల్యే అనంతలక్ష్మి



24వ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు



10వ వార్డు ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అభ్యర్థిని మోసా దాసమ్మ



50వ డివిజన్‌లో వైకాపా అభ్యర్థి ఇజ్జపురెడ్డి శ్రీనివాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న వైకాపా నాయకులు



నేనుసైతం.. అంటూ తెదేపా జెండాలతో దివ్యాంగుడు



35వ డివిజన్లో ఇంటింటా ప్రచారం చేస్తున్న భాజపా అభ్యర్థి కొండాబత్తుల ప్రసాదరావు



28వ డివిజన్‌లో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటింటి ప్రచారం



1వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న స్వతంత్రుడు శివనారాయణ

మేయర్‌ పీఠం మాదే: ఎంపీ

సర్పవరంజంక్షన్‌: కాకినాడ నగరాన్ని కోట్లాది రూపాయల నిధులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నాం. తెదేపా, భాజపా అభ్యర్థులు ప్రచారానికి వెళ్లినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, మేయర్‌ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ఎంపీ తోట నరసింహం తెలిపారు. మంగళవారం 1వ డివిజన్‌ తెదేపా అభ్యర్థి పేరాబత్తుల లోవబాబు, 2వ డివిజన్‌ కాలా సత్తిబాబు, 3వ డివిజన్‌ గుత్తుల అచ్చియమ్మలకు మద్దతుగా ఎమ్మెల్యే అనంతలక్ష్మితో కలిసి ఎంపీ ఇంటింటా ప్రచారం చేశారు.

కాకినాడ నగరం

25న జర్నలిస్టుల పోటీలకు ఎంపికలు

భానుగుడిసెంటర్: అనంతపురంలో వచ్చేనెలలో జరిగే రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికలు ఈనెల 26, 27 తేదీల్లో కాకినాడ రంగరాయ వైద్య కళాశాల క్రీడామైదానంలో జరుగుతాయని ఎంపిక కమిటీ కార్యదర్శి రంగరరాయ పీడీ డాక్టర్ కె.స్వర్జన్‌రాజు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 9గంటలకు హాజరుకావాలన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

జగన్నాథపురం, న్యూస్‌టుడే: జగన్నాథపురం ఎంఎస్ఎన్ ఛార్టీసు ఎయిడెడ్ ఉన్నత పాఠశాల్లో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జరిగిందని గ్రీన్‌కోర్ సమన్వయకర్త కేసరి శ్రీనువాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రవాస భారతీయుడు కె.సత్యనారాయణ వారి వి.బి.వి.ఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా వివిధ పాఠశాల్లో సుమారు 3000 వేలు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించాలని, రంగులతో కూడిన వినాయక విగ్రహాలను ఉపయోగించడం వల్ల వివిధ జలరాశులకు హాని కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.శకుంతల, నాయుడు, జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మట్టివిగ్రహాలనే పూజిద్దాం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రానున్న వినాయక చవితిని పురస్కరించుకుని మట్టిగణపతిని పూజించాలని ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు విభూతి బ్రదర్స్ కల్చరల్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కళాజాత ప్రదర్శన జరిగింది. ఇందులో భాగంగా రాజాట్యాంకు పార్కులో సందర్శకులకు మట్టిగణపతిని పూజించాలని, తద్వారా కాలుష్యం నివారించాలని అవగాహన కల్పించారు.

24న క్యాంపస్ డ్రైవ్

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: జేఎన్టీయూలోని అలూమ్ని ఆడిటోరియంలో ఈనెల 24న ఉదయం 9గంటల నుంచి ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్లేస్‌మెంట్స్ అండ్ ట్రైనింగ్ (ఐఐఐపిఅండ్‌టి) ఆధ్వర్యంలో వాకో బైనరీ సిమాంటిక్స్ ఎల్ఎల్‌పి కంపెనీ ఆఫ్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్.సాయిబాబు తెలిపారు. విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలకు చెందిన 2017లో ఉత్తీర్ణత సాధించిన ఎంబీఏ విద్యార్థులు అర్హులన్నారు.

ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

పీఆర్ కళాశాల సదస్సులో ప్రిన్సిపల్

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడండి.. అంటూ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణ అన్నారు. 'నగరంలో సమస్యలు వాటికి పరిష్కార మార్గాలు' అంశంపై పీఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ప్రిన్సిపల్, విద్యార్థులు మాట్లాడారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌పై గతంలో విద్యార్థుల నుంచే పరిష్కార మార్గాలు తెలుసుకొని ఆపై సమస్యలను పరిష్కరించారని ప్రిన్సిపల్ చెప్పారు. వినూత్నంగా ఆలోచించే విద్యార్థులు ఎన్నికల వేళ తమపాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలను ఇలా పంచుకున్నారు.



సదస్సుకు హాజరైన విద్యార్థులు

సొంతిల్లు లేక అవస్థ

నగరంలో చాలామంది పేద వాళ్లు ఉన్నారు. వీరికి సొంతిల్లు ఇవ్వాలి. ప్రభుత్వమే స్వయంగా రంగంలోకి దిగి అసలైన పేద వారిని గుర్తించి అక్కడికక్కడే ఇళ్ల పట్టా అందజేయాలి. రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.



- పావని

పేదరికం పెద్ద సమస్య

నగరంలో పేదరికం చాలా పెద్ద సమస్య. పేదరికాన్ని జయించాలంటే విద్య చాలాఅవసరం. నగరంలో పలు ప్రైవేటు స్కూల్లు ఉన్నాయి. వాటిలో చదవాలంటే పేదవాళ్లకు చాలా కష్టం. అటువంటి స్కూల్లో కూడా పేదవాళ్లకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించేందుకు పక్కా చర్యలు తీసుకోవాలి.



- మాలతి

పరిశుభ్రతలో వెనుకబాటు

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో మనం చాలా వెనుకబాటులో ఉన్నాం. డివిజన్ సరిపడా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి. చెత్తను తరలించేందుకు ఎలక్ట్రానిక్ వాహనాలను ఏర్పాటుచేసి తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలి. ఇందుకోసం ప్రతి ఇంటివద్ద ఒక చెత్తబుట్టను ఏర్పాటుచేయాలి



- శ్రావణ సంధ్య

యువజనోత్సవాలు వాయిదా

సర్పవరంజంక్షన్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్రాజ్ కాకినాడ ఆధ్వర్యంలో కాకినాడ పాత బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ భవన్‌లో నేడు (బుధవారం) నిర్వహించబోయే డివిజన్ స్థాయి యువజనోత్సవం వాయిదావేశారు. ఉత్సవాలు ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని సెట్రాజ్ సీఈవో రమణ తెలిపారు.

అభివృద్ధి చూసి తెదేపాకు ఓటేయండి

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

కాకినాడ నగరం: కాకినాడ నగరంలో తాముచేసిన అభివృద్ధిని చూసి తెదేపాకు ఓటేయాలని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం ఆయన 20వ డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ నగర్, మహాలక్ష్మినగర్, సమీనగర్, లక్ష్మినగర్ ప్రాంతాల్లో అభ్యర్థి కొప్పనాతి నాగసత్యనారాయణ తరపున రాజప్ప ప్రచారం చేశారు. ఎన్టీఆర్ నగర్‌లో రోడ్లను విస్తరించామని, సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్నాయని స్థానికులకు వివరించారు. ముఖ్యమంత్రి వైద్య కేంద్రం ద్వారా ఈ ప్రాంతవాసులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతాన్ని రోడ్ల విస్తరణతో మరొక కొత్త పట్టణంగా తీర్చిదిద్దామని రాజప్ప అన్నారు. ఈ అభివృద్ధిని చూసి తెదేపాకు ఓటేయాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు పాల్గొన్నారు.



20వ డివిజన్ పరిధిలో ఓటు అభ్యర్థిస్తున్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేదలకు లబ్ధి

సంస్థ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య



సమావేశంలో మాట్లాడుతున్న వేమూరి ఆనందసూర్య

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: దేశంలోనే బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబుకు దక్కుతుందని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య అన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సంస్థ ఏర్పాటయ్యాక ఎందరో పేద బ్రాహ్మణులకు మేలు జరిగిందన్నారు. ఒక్క కాకినాడ నగర, గ్రామీణ నియోజకవర్గాల పరిధిలో 1,400 మంది బ్రాహ్మణులకు రూ.2.89 కోట్ల లబ్ధి చేకూర్చగలిగామని వెల్లడించారు. పింఛన్లు, ఉపకార వేతనాలు, స్వయం ఉపాధికి రుణాలు తదితర అంశాల కింద ఈ లబ్ధి అందిందన్నారు. కాకినాడలో 25 వేల మంది బ్రాహ్మణులున్నారని, వారంతా ఏకపక్షంగా తెదేపాకు మద్దతుగా నిలుస్తారన్నారు. కాకినాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని బ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తికి కేటాయించిన విషయాన్ని ఆనందసూర్య గుర్తుచేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేసిన ఐవీఆర్ కృష్ణారావు బ్రాహ్మణులకు ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక ఏ అర్చకుని జీతాలు తగ్గించలేదని ఆయన వివరణ ఇచ్చారు. వైఎస్ పాలనలో రూ.2500 ఉన్న అర్చకుల జీతాన్ని చంద్రబాబు రూ.10వేలు చేశారని వివరించారు. కాకినాడ వచ్చిన వైకాపా ఎమ్మెల్యే కోన రఘుపతి బ్రాహ్మణులను రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని ఆనందసూర్య అన్నారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘ నాయకులు రాష్ట్ర తెదేపా కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ దువ్వూరి సురేష్, నాయకులు పాల్గొన్నారు.

సర్పవరంజంక్షన్: కాకినాడ గ్రామీణం తిమ్మాపురం అతిథిగృహంలో ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్య ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తమరాజు, జిల్లా అధ్యక్షుడు సోమసుందరం, బ్రాహ్మణ చైతన్యవేదిక జిల్లా అధ్యక్షుడు బి.శ్రీకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

గాంధీనగర్: రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని, అందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణుల ఉన్నతికి మరిన్ని నిధులు మంజూరయ్యాయని వేమూరి ఆనందసూర్య అన్నారు. మంగళవారం నగరంలోని వార్ఫురోడ్డులోని పిండాల సత్రంలో కాకినాడ పట్టణ పురోహిత సంఘం, పిత్రు సత్రం కాకినాడ కమిటీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈసమావేశానికి హోతా శివభాస్కరశర్మ అధ్యక్షత వహించారు. కార్పొరేషన్ డైరెక్టర్ దువ్వూరి సురేష్, జిల్లా కోఆర్డినేటర్ రాణి శ్రీనివాసు, విశాఖ జిల్లా కోఆర్డినేటర్ పురుషోత్తమరాజు, ఆర్‌బీఎస్ సోమసుందరం, రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథాబాబు తదితరులు ప్రసంగించారు.

'చంద్రబాబువి సాధ్యంకాని హామీలు'

కొండేలుపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణమాఫీ తదితర హామీలన్నీ అబద్ధాలేనని, అప్పట్లో సాధ్యం కాని హామీలు అయినందునే వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేయడం ఇష్టం లేక హామీలు ఇవ్వలేదని ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం 3వ డివిజన్ గోడారిగుంటలో వైకాపా అభ్యర్థి గుర్రాల వెంకటేష్ తరపున జిల్లా వైకాపా అధ్యక్షుడు కురసాల కన్నబాబు అధ్యక్షతన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కార్యాలయాన్ని ప్రారంభించారు. వెంకటేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన భార్య పద్మతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది వైకాపాలో చేరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొప్పన మోహనరావు, మళ్ల విజయప్రసాద్, మంతెన రవిరాజు, నాయకులు పాల్గొన్నారు.



మండపేటలో సినీ సందడి

మండపేట, న్యూస్‌టుడే: మండపేట బైపాస్ రోడ్డులో మంగళవారం సినిమా చిత్రీకరణ జరిపారు. ఆయిల్‌మిల్లు పాంగణంలో కథానాయకుడు, కథానాయికతో ఓ పాటను చిత్రీకరించారు. ప్రేమ కథ నేపథ్యంలో 'లాగె..మనసు లాగె' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు దర్శకుడు దిన తెలిపారు. ఆనందం సినిమాఫేం రేఖతోపాటు గురవింద్‌చోప్రా కథానాయికలు కాగా, నితీష్ కథానాయకుడిగా నటిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో రావులపాలెం, మండపేట, ఏడిద, కేశవరం, ద్వారపూడి పరిసర ప్రాంతాల్లో పది రోజులపాటు చిత్రీకరించి అనంతరం హైదరాబాద్, చైనాలో కొన్ని సన్నివేశాలు చిత్రీకరించి దీపావళికి విడుదల చేయనున్నట్లు ఆయన వివరించారు.

హీరో, హీరోయిన్‌కు సూచనలు చేస్తున్న దర్శకుడు దిన

నేడు అధికారికంగా టంగుటూరి జయంతి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు కాకినాడలోని జిల్లా పరిషత్తు కూడలిలో ప్రకాశం పంతులు విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అందరూ హాజరుకావాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ – (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్తప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: ఛోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **గోలిమార్**, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అన్నదాతలో...
రేపు ఉదయం 6.30 గం.లకు
I. చూడి పశువుల పోషణలో జాగ్రత్తలు
2. పత్తి పంటలో ప్రస్తుత యాజమాన్యం - సస్యరక్షణ చర్యలు
3. అధిక దిగుబడుల కోసం - కందిలో చేపట్టాల్సిన సమగ్ర సస్యరక్షణ
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

జైకిసాన్‌లో... (ఆంధ్రప్రదేశ్)
నేటి సాయంత్రం 6.30 గంటలకు
I. ప్రకృతి సేద్య రైతుల కోసం ప్రత్యేక యాప్ ఆవిష్కరించిన రైతు నేస్తం
2. పేరుకే వట్టిగెడ్డ విజయనగరం రైతులకు ఏటా తప్పని నీటి కష్టాలు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మునగ సాగులో మెలకువలు

మునగను ఏక, బహువార్షిక పంటగా సాగు చేసుకోవచ్చు. ఎర్రనేలలు అత్యంత అనుకూలం. నేల ఉదజని సూచిక 60-80 వరకూ ఉన్నా పండించవచ్చని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త పి.సుమన్‌బాబు తెలిపారు.

మునగాకులో లభించే పోషకాలు: రాయలసీమతో పాటు తెలంగాణ ప్రాంతంలో ఆకుకూరగా మునగాకును వినియోగిస్తారు. పాలలో ఉండే కాల్షియం, నారింజ కాయల్లో లభించే 'సి' విటమిన్, అరటిలోని పొటాషియం కంటే, క్యారెట్‌లోని విటమిన్ 'ఎ' కంటే అధికంగా మునగాకులో పోషకాలు ఉంటాయి.

ఏక వార్షిక రకం పీకేఎం–1 : ఈ రకాన్ని ఎకరానికి 250 గ్రాములు గింజల చొప్పున నేరుగా పొలంలో విత్తుకోవచ్చు లేదా పాలిథిన్ సంచుల్లో విత్తి, ఆ తర్వాత వాటిని పొలంలో నాటుకోవచ్చు.

★ బహువార్షిక రకాలైన జాఫ్నా రకాన్ని 90-100 సెం.మీ. పొడవు 5-8 సెం.మీ. మందం గల కొమ్మలు నాటి వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు అవసరమవుతాయి. సెప్టెంబర్ వరకూ నాటుకోవచ్చు.



★ మొక్క నాటే ప్రతీ గుంతలో 10 కిలోల పశువుల ఎరువు, 250 గ్రా. వేపపిండి, సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి. నాటిన 3, 6, 9 నెలలకు ఒకసారి ఒక్కో మొక్క వద్ద 100 గ్రాములు యూరియా, 80 గ్రాములు ఎమ్‌వోపీ వేసి నీరు పెట్టాలి. విత్తిన 90వ రోజు జిబ్బరెల్లిక్ ఆసిడ్ ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా కాయపొడవు, బరువు, గుజ్జు, విత్తన శాతం పెరుగుతుంది.

★ విత్తనం మొలకెత్తే వరకూ మూడు రోజులకు ఒకసారి నీటి తడి వ్వాలి. తర్వాత 10 -15 రోజులకు ఒకసారి ఇస్తే సరిపోతుంది. మొక్కల వరుసల మధ్య అంతర పంటలుగా అలసంద, బెండ, వంగ, బీన్స్ మొదలైన వాటిని పండించవచ్చు.

★ మొక్కలు 75 సెం.మీ. ఎత్తు పెరిగిన తర్వాత, నాటిన 60-90 రోజుల్లోపు చివరి అంచులు తుంచివేయాలి.

★ మునగ చెట్టులో ప్రతీ భాగం ఉపయోగపడుతుంది. మునగ విత్తనాలు పొడిచేసి నీటిలో వేస్తే, దాని కొయాగ్యులెంట్ క్రియతో నీటిలోని మట్టిని అడుగు భాగానికి పంపించవచ్చు. 90 శాతం బాక్టీరియా, వైరస్‌లను వేరు చేసి నీటిని శుద్ధి చేస్తుందని నిరూపణ అయింది.

★ ఈ చెట్టు, బెరడు, వేర్లు, కాయలు, పూత, ఆకులు, విత్తనాలు, జిగురు వైద్య రంగంలో రుమాటిసమ్, విషపు కాట్లు, గుండె, రక్త ప్రసరణకు ఉపయోగిస్తున్నారు.

★ వేర్ల నుంచి తీసిన రసాన్ని నోటిపూత, దంతాలు, చిగుళ్లలకు సంబంధించిన నొప్పిని నివారించేందుకు వినియోగించవచ్చు.

★ ఆకులు నూరగా వచ్చిన మిశ్రమాన్ని పూయడంతో మనిషి శరీరంపై పడిన గాయాలు తొందరగా మానతాయి. మునగ పువ్వులు, ఆకులు, వేర్లను క్యాన్సర్ నిరోధకంగా వినియోగిస్తున్నారు. పక్వానికి రాని మునగ కాయలతో వండిన కూర తింటే, కడుపులోని నులి పురుగులు నశిస్తాయి.

– న్యూస్‌టుడే, ఉండి

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60 ×60 సెంటీమీటర్ల పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రాముల ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

★ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

★ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

విమానాశ్రయ సమాచారం

● **జెట్ ఎయిర్‌వేస్:** మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 11.15, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: మధ్యాహ్నం 2.45

● **స్పైస్ జెట్:** సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 11.30

● **ట్రూజెట్:** మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- బెంగళూరు, బయలుదేరు సమయం: ఉదయం 9.25, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: మధ్యాహ్నం 1.30

–న్యూస్‌టుడే, కోరుకొండ

గోదావరిలో దూకిన గుర్తు తెలియని వ్యక్తి

రాజమహేంద్రవరం నేరవార్తలు: రాజమహేంద్రవరం రోడ్డు, రైలు వంతెనపై నుంచి గుర్తుతెలియని వ్యక్తి గోదావరిలోకి దూకి గల్లంతైన సంఘటన 2వ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలో ఓ వ్యక్తి ఆటోలో రోడ్డు, రైలు వంతెనపైకి చేరుకుని మధ్యలో ఆటో దిగి అంతా చూస్తుండగా గోదావరిలో దూకాడు. దీంతో ఆటోలో ఉన్న వ్యక్తులు, వాహన చోదకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అతడు ఎవరు? ఎక్కడి వాడు తదితర వివరాలు తెలియరాలేదు. బుధవారం ఉదయం అతడికోసం గాలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు నుంచి జారిపడి యువకుడి దుర్మరణం



మృతిచెందిన శివప్రసాద్

సామర్లకోట: రైలులో ప్రయాణిస్తున్న యువకుడు జారిపడి మృతి చెందిన సంఘటన మంగళవారం సామర్లకోటలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన నామల శ్రీవీరశివప్రసాద్(24) రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. అతను బీటెక్ చదివి భువనేశ్వర్‌లో పోటీ పరీక్షలు రాయడానికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. సామర్లకోట షుగర్ పరిశ్రమ వద్ద ప్రమాదవశాత్తు విజయవాడ వైపు వెళ్లే రైలు పట్టాలపై మృతి చెందిఉన్నాడు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్ట్సు కళాశాల అధ్యాపకుల నిరసన

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయం, కళాశాల అధ్యాపకులకు అమలు చేయాల్సిన 7వ వేతన కమిషన్ నివేదిక వెల్లడిలో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ, కళాశాల అధ్యాపకుల సంఘం పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో గత ఏడాది జనవరి నుంచే 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం పెరిగిన వేతనాలు అందజేస్తున్నప్పటికీ అధ్యాపకుల విషయంలో నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపించారు. అధ్యాపకులకు సైతం వెంటనే పెరిగిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.హరిశ్చంద్రప్రసాద్, డాక్టర్ కె.రత్నమాణిక్యం, డాక్టర్ డి.వి.నాగేశ్వరరావు, డాక్టర్ పి.షణ్ముఖరావు, డాక్టర్ బి.వి.నరసారెడ్డి, డాక్టర్ మాధవి, డాక్టర్ ఎ.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌మెన్ శిక్షణ ప్రారంభం

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలోని నైపుణ్యాభివృద్ధి సంస్థ, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్‌లో ఎయిర్‌మెన్ ఉద్యోగాల కోసం ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.హరిశ్చంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎయిర్‌మెన్ ఉద్యోగాలకోసం 150 మంది విద్యార్థులకు సెప్టెంబర్ 9వ తేదీ వరకు 20 రోజులపాటు శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యం, భావ వ్యక్తీకరణ, వ్యాయామం తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజర్ కె.సుధీర్, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డి.రుద్ర, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

భర్తపై భార్య ఫిర్యాదు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: వివాహం జరిగి మూడేళ్లవుతున్నా అదనపు కట్నం తేవాలంటూ భర్త తరచూ వేధిస్తున్నాడంటూ భార్య ఫిర్యాదు చేసింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని చిల్లంగి గ్రామానికి చెందిన బుద్ధ వీరవెంకటసత్యనారాయణ గంగవరం మండలం పిడతమామిడి గ్రామానికి చెందిన పోసమ్మను 2014 ఏప్రిల్ 23వ తేదీన వివాహం చేసుకున్నాడు. కొంతకాలంపాటు వీరి సంసారం సజావుగానే సాగింది. తరువాత పుట్టింటికి వెళ్లి అదనపు కట్నం తీసుకురమ్మని పోసమ్మను భర్త వేధిస్తూ వస్తున్నాడు. దీంతో తరచూ వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. పెద్దలు సర్దిచెప్పిన సమయంలో కొద్దిరోజులు ఊరుకుని తిరిగి భార్యను వేధిస్తుండడంతో మూడు రోజులుగా వీరి మధ్య గొడవలు ఎక్కువకావడంతో పోసమ్మ మంగళవారం సాయంత్రం కిర్లంపూడి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలాజీ తెలిపారు.

స్వచ్ఛభారత్‌తో సంపూర్ణ ఆరోగ్యం



రైల్వేస్టేషన్ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

ఆనంద్‌నగర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ మేనేజరు ప్రభాకరరావు అన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి భారతీయ రైల్వే జరుపుకుంటున్న స్వచ్ఛ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం ఇక్కడి రైల్వేస్టేషన్ ఆవరణను రైల్వే సిబ్బంది, అధికారులు శుభ్రం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మన పరిసరాలు పరిశుభ్రతతో పాటు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తామన్నారు. స్వచ్ఛమైన ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు ఇలా ప్రతి పనిలోనూ స్వచ్ఛత పాటిస్తామని నినాదాలు చేశారు. అనంతరం స్టేషన్ ఆవరణలోని కలుపుమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో రైల్వే చీఫ్ టికెట్ మేనేజరు కేశవభట్ల శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సీసీఎల్ఏ దూరదృశ్య సమావేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠ మంగళవారం జిల్లా అధికారులతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. జిల్లాకు మంజూరైన తహసీల్దారు, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణాలకు సంబంధించి తీసుకున్న చర్యలను ఆరా తీశారు. ఇంకా సర్వేశాఖకు సంబంధించి అంశాలను సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి సంయుక్త కలెక్టర్ మల్లికార్జున, జిల్లా అటవీ శాఖ అధికారిణి నందని సలారియా, డీఆర్వో జితేంద్ర హాజరయ్యారు.

రంగురాళ్లు తవ్విన ఆనవాళ్లు గుర్తింపు

పరిశీలించిన పోలీసులు

అడ్డతీగల, న్యూస్‌టుడే: అడ్డతీగల మండలం దుప్పులపాలెం అటవీ ప్రాంతంలో కొద్ది రోజులుగా రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు సీఐ ఆకుల మురళీకృష్ణ మంగళవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. మల్లవరం మామిళ్లు, దుప్పులపాలెం గ్రామాల మధ్యలో రంగురాళ్ల క్వారీలలో తవ్వకాలు జరిగినట్లు ఆనవాళ్లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా రంగురాళ్ల తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రంగురాళ్ల వ్యాపారస్థులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు.

మృతురాలి ఆచూకీ తెలిపిన వారికి పారితోషికం



హత్యకు గురైన యువతి

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోలమూరు వద్ద హత్యకు గురైన యువతి ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇస్తామని రాజానగరం సీఐ కె.వరప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోలమూరు వద్ద సుమారు 25 ఏళ్ల యువతిని హత్య చేసి గోనెసంచిలో మూటగట్టి బావిలో పడవేసిన విషయం విధితమే.. మృతురాలి ఎడమ చేతిపై పద్మ అనే పేరుతో పచ్చబొట్టు ఉందని, నలుపు రంగు జీన్‌ప్యాంటు, నీలం రంగు టీషర్ట్ ఆమె వేసుకుని ఉందన్నారు. ఆచూకీ తెలిసిన వారు 94407 96585 నెంబర్‌కు గాని 0883 2484333 నంబర్‌కు గాని సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. తగిన పారితోషికం ఇస్తామని ఆయన తెలిపారు.

పతాకస్థాయిలో ప్రచారం

(మొదటి పేజీ తరువాయి) ఆనందసూర్య కాకినాడలో ఆ సామాజిక వర్గానికి చెందిన వారితో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. భాజపా అభ్యర్థులకు మద్దతుగా తెదేపా నేతలు ప్రచారం చేశారు. వైకాపా తరఫున ఆ పార్టీ నేతలు మోపిదేవి వెంకటరమణ, సునీల్, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకురాలు లక్ష్మీపార్వతి తదితరులు ప్రచారాన్ని చేపట్టారు. వైకాపా సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు ప్రచారంలో పాల్గొన్నారు.

అన్ని డివిజన్లలో గెలిచి తీరాలి

(మొదటి పేజీ తరువాయి) అన్ని డివిజన్లలో అభ్యర్థులు గెలుపొందేలా చూడాలని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. భాజపాకు కేటాయించిన స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపునకు తెదేపా శ్రేణులు కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. సామాజికంగా అన్ని వర్గాలకూ ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదన్న లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని సీఎం తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో అన్ని వనరులనూ సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో తెదేపా బృందాలు గట్టిగా పనిచేస్తున్నాయని వివరించారు. ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ అధిష్ఠానం నుంచి వచ్చిన ఆదేశాలను క్షేత్ర స్థాయిలో కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

ఆదరిస్తే.. అద్భుతమే !

(మొదటి పేజీ తరువాయి) సామగ్రిని అందజేశారు. వీటిని ఆయా పాఠశాలల్లో అమర్చాల్సి ఉంది. డిజిటల్ బోధన వల్ల పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెరుగుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈ విధానం అమలులో ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సాంకేతిక అవరోధాలను అధిగమిస్తే మరింత అంతరాయం లేకుండా బోధన చేసే అవకాశం ఉంటుంది.

జిల్లాలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో వీటి నిర్వహణపై ఉపాధ్యాయులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వలేదు. దీంతో ఉపాధ్యాయులు తమకున్న అవగాహనతోనే బోధన చేపడుతున్నారు. అధిక శాతం పాఠశాలల్లో ప్రధానంగా అంతర్జాల సమస్య ఇబ్బందికరంగా మారింది. ఏదైనా సాంకేతిక సమస్య వస్తే ఎవరిని సంప్రదించాలో తెలియక ఉపాధ్యాయులు అయోమయానికి గురవుతున్నారు. సఖినేటిపల్లి మండలం మోరి ఉన్నత పాఠశాలలో నాలుగు డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. వీటిలో రెండు తరగతులను పదో తరగతికి, ఒకటి 8వ తరగతికి, మరోదానిని 6, 7, 9 తరగతులకు ప్రణాళిక ప్రకారం రోజూ కనీసం రెండు గంటల పాటు బోధన చేస్తున్నారు. రావులపాలెం బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రోజూ కొన్ని గంటల మేర డిజిటల్ గదిలోనే బోధన చేస్తున్నారు. ఈ విధానం వల్ల మంచి ఫలితాలొస్తున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు బట్టీ పట్టే విధానాన్ని మానేసి సొంతంగా నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. దృశ్య రూపంలో చెప్పడం వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరగడంతో పాటు విషయాన్ని సులభంగా అర్థం చేసుకుంటున్నట్లు తెలిపారు. రాజోలు బాలుర ఉన్నత పాఠశాలలో దాత సహాయంతో ఇప్పటికే డిజిటల్ తరగతి గది నడుస్తోంది. రోజుకు మూడు నుంచి నాలుగు గంటల మేర ఇక్కడ బోధిస్తున్నారు. ఈ మండలంలో రాజోలు బాలికోన్నత, తాటిపాక, పొన్నమండ, కడలి ఉన్నత పాఠశాలలకు పది రోజుల కిందట సామగ్రి చేరింది. వీటిని గదుల్లో ఏర్పాటు చేయాల్సి ఉంది.



పన్నుఎగవేతదారులపై నిఘా



ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల ఆదాయాన్ని నగరంలో మౌలిక వసతుల కల్పనకు కేటాయిస్తాను. పన్ను ఎగవేత దారులపై కఠిన చర్యలు తీసుకుంటా. నగర పాలక సంస్థకు ఆదాయం సమకూర్చి నిధుల కొరత లేకుండా చేసి, విద్య, వైద్యం, గృహ కల్పనకు మొదటి ప్రాధాన్యం ఇస్తాను. **-ఎం.బాలాజి, ఐటీ ఉద్యోగి**

ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తా



నేనే గాని మేయరైతే కాకినాడ నగరాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాను. ప్రతి మూడు నెలలకు సమావేశాలు నిర్వహించి రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తాను. అన్ని డివిజన్లను అభివృద్ధి చేసి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాను.

-పి.ప్రేమ్, చిరుద్యోగి, కాకినాడ

ప్రధాన సమస్యలు పరిష్కరిస్తా



నగరంలో 24గంటలూ తాగునీటి సౌకర్యం కల్పిస్తాను. ఎక్కడా చీకటిలేకుండా వీధి దీపాలు వేయిస్తా. మురుగునీటి పారుదల వ్యవస్థపై దృష్టిసారించి పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాను. ప్రణాళికతో రహదారులను విస్తరించి ట్రాఫిక్ సమస్యలకు అవకాశం లేకుండా పనులు చేయిస్తా.

-డి.రమ్య, డిగ్రీ విద్యార్థిని

సుందర నగరంగా తీర్చుదిద్దుతా...



కాకినాడ నగరంలో ముఖ్యంగా దోమలు, కుక్కలు, పందుల బెడదలేకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటాను. ఉద్యానాలు అభివృద్ధి చేసి పర్యాటకరంగానికి పెద్ద పీట వేస్తాను. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తా. అభివృద్ధిలో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాను.

-పి.రాణి, ఇంజినీరింగ్ విద్యార్థిని



గుమ్మాడీ... గుమ్మాడీ... ఆడిందంటే అమ్మాడీ... కార్పొరేషన్ ఎన్నికల వేళ మీతో చేరి... హాయ్... మరోసారి మీ ముందుకు వచ్చేసింది ఎన్నికల ఎఫ్ఎం. నగరపాలక సంస్థ ఎన్నికల విశేషాలు రోజూ మోసుకుంటూ మీకు సరదాగా కాలక్షేపం చేస్తున్నా కదండి... అందుకే ఆ పాట.

తొందరపడి ఓ కోయిల ముందే కూసింది... చిందులు వేసింది. .. మీకేనా ఎన్నికలు... పండగ. మాకు లేవా? అంటూ బెట్టింగ్ బంగార్రాజులు బరిలో దుకేశారండి. కాయ్ రాజా.. కాయ్... అంటూ ఎన్నికల వేళ దొరికనకాడికి దండుకోడానికి సిద్ధమయ్యారు. ఎక్కడైనా ఎన్నికలకు 2, 3 రోజుల ముందు పందేలు ప్రారంభమవుతాయి. మన దగ్గర మాత్రం వారం ముందే బరిలోకి దిగేశారు.

కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్... ఓడిపోలేదోయ్... ఈ పాట ఎందుకు గుర్తొచ్చిందంటే... వైకాపా అభ్యర్థులు కొందరు సైకిల్‌పై ప్రచారానికి పరుగులు పెడుతున్నారు... తెదేపా శ్రేణులు వైకాపా డివిజన్ కార్యాలయాల మీదుగా వెళ్తుంటే జెండాలన్నీ కలిసిపోయి ఏ పార్టీయో అర్థంకాని పరిస్థితి. దీనికి తోడు స్వతంత్రులుగా బరిలో ఉన్న రెబల్స్ పూర్వాశ్రమం పార్టీ జెండాలతోనే ప్రచారం చేస్తున్నారు. దీంతో ఎవరేమిటో అర్థంకాక ఓటరు కాసేపు అయోమయానికి గురవుతున్నాడు.

ఎన్నికల వేళ ప్రచారంలో మనతోపాటు పదిమంది ఉంటేనే సందడి. కార్యకర్తలు వెంట ఉంటేనే కళ. అందుకే ఖర్చులకు కొందరు అభ్యర్థులు వెనుకాడడం లేదు. టిఫిన్ చేశావా... భోజనానికి మనింటికి వెళ్లి పోదాం... బయటెక్కడా తినకు... రోజూ బయట తింటే ఆరోగ్యం పాడైపోతుంది... అంటూ ఎక్కడలేని ప్రేమ కురిపిస్తున్నారు. ఇలాంటి మాటలు వింటున్న ప్రచార బృందం... **మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం...** అంటూ పాడేసుకుంటున్నారు.

ఇవండీ.. మంగళవారం నాటి కబుర్లు. మరిన్ని అప్‌డేట్స్ మళ్లీ రేపొచ్చేస్తా.

మీ తోటరాముడు



వ్రతం మేము ఆచరిస్తాం... మీరు కథ వింటే చాలు



అసలే పండుగల సీజన్... ఆపై ఎన్నికలు. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ప్రతి అవకాశాన్నీ అందిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ శ్రావణ మాసం... శుక్రవారాలతో సందడి చేశారు. ఇప్పుడు ఎన్నికల వేళ నిర్విఘ్నంగా ముందుకు నడిపించు స్వామి అని మహా గణపతిని వేడుకుంటున్నారు. దేవుడు వరమిస్తే సరా... పూజారి కరుణించవద్దూ... అందుకే ఓటరునూ ఆకట్టుకునే పనిలో పడ్డారు కొందరు అభ్యర్థులు. రానున్న వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక వ్రత కల్పం పుస్తకాలను ముద్రించారు. దానిపై వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ఓటేయాలని కోరుతూ విన్నవిస్తున్నారు.

ఈ వ్రతకల్పం... కల్పవృక్షంగా మారి ఓట్లు కురిపించాలని వీరి ఆశ. అందుకే ఎన్నికలయ్యేంతవరకు వ్రతం మేం ఆచరిస్తాం... వినాయక చవితి కథ మీరు చదువుకోండి అన్నట్లు ఓటరుకు పుస్తకాలు ఇచ్చేస్తున్నారు.

–న్యూస్‌టుడే, గాంధీనగర్

నేస్తం... ఓటు ఆయుధం మాత్రమే కాదు

ప్రజాస్వామ్యం రక్షణకు...
ప్రజలకు లభించిన వరం
ఓటు వరాన్ని దుర్వినియోగం చేస్తే...
మళ్లీ అయిదేళ్లవరకూ భరించాల్సిందే
నిస్వార్థంగా.. పదవి ఉన్నా లేకున్నా
ప్రజాసేవ చేసేవారికే ఓటు వేద్దాం
ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా
ఓటు హక్కును గౌరవిద్దాం

-జె.సుధాకరరావు పట్నాయక్, కాకినాడ



సర్పవరంలోని భావనారాయణ స్వామి ఆలయం

ఆధ్యాత్మిక సిరుల వాడ

నాలుగు దిక్కులు, అష్టదిక్పాలకులు కలిస్తే ఆప్రాంతం సుభిక్షమని... ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారనేది వేదోక్తి. అచ్చంగా అటువంటి లక్షణం మనదేశంలో కాశీ వంటి పుణ్యక్షేత్రాలకు ఉంది. అలాంటి ప్రత్యేకతే మన కాకినాడకూ ఉందని చెప్పవచ్చు. తూర్పున మంగళాంబికా సమేత ఆదికుంభేశ్వరుడు... పడమరన ఇంద్రపాలెంలో స్వయంభువుగా వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరుడు... ఉత్తరాన సర్పవరంలో వేంచేసిన రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణస్వామి... దక్షిణాన తూరంగిలో తూరంగేశ్వరస్వామి కొలువుదీరడం మనప్రాంత ప్రత్యేకత. నగరం నడిబొడ్డున ప్రత్యేకంగా దేవాలయాలకే ఒక వీధి ఉంది. ఆ ఆధ్యాత్మిక విశేషాలు ముచ్చటిద్దాం.

న్యూస్‌టుడే, గాంధీనగర్

లోక కల్యాణార్థం... ఉపద్రవాల నుంచి కాకినాడను కాపాడాలని కాంక్షిస్తూ సాగరతీరంలో శివభక్తులు నామన రామచంద్రరావు 1976లో కుంభాభిషేకం ప్రారంభించారు. 2011లో సాగర లలితాంబికా ఆలయాన్ని ఇక్కడే నిర్మించారు. ఏటా కార్తీక అమావాస్య రోజున మంగళాంబికా సమేత ఆదికుంభేశ్వరస్వామికి, కోటి ఎనిమిది లక్షల శివలింగాలకు మహాకుంభాభిషేకం చేస్తున్నారు.


విశ్వవిఖ్యాత విష్ణుక్షేత్రం...

ప్రముఖ విష్ణుక్షేత్రాల్లో శ్రీ రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణస్వామి ఆలయాన్ని ఒకటిగా చెప్పవచ్చు. శ్రీనాథుడు, కూచిమించి తిమ్మకవి పండితులు ఎందరో ఈ క్షేత్ర మహత్యాన్ని విశేషంగా వర్ణించారు. అనంతుడనే సర్పం మోక్ష ప్రాప్తికి తపస్సు చేయగా... విష్ణుమూర్తి ప్రత్యక్షమైన ప్రాంతమే సర్పవరంగా ఖ్యాతిచెందింది. నారద మహాముని శాపాన్ని సైతం విముక్తి చేసిన గొప్పక్షేత్రంగా పురాణ ప్రసిద్ధి. స్వామివారి ఆలయం.. విశాలమైన ప్రాకారం.. ఉత్తర గాలిగోపురం.. తూర్పున సింహద్వారం.. దక్షిణాన పూదోట... ఉత్తరాన కల్యాణమండపం ఇలా ఈ క్షేత్రానికి అన్నీ ప్రత్యేకతలే. అతి పురాతన ఆలయంగా ఈక్షేత్రం పురావస్తుశాఖ పర్యవేక్షణలో, దేవాదాయశాఖ నిర్వహణలో ఉంది.

దేవాలయం వీధి....

ప్రణాళిక ప్రకారం కట్టిన నగరమైన కాకినాడలో ఈ వీధి అంతే ప్రసిద్ధి చెందింది.. ఇక్కడి ఆలయాలు మన పూర్వ వైభవానికి నిలయాలు. అందులో ప్రముఖమైంది బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయం. దీనిని 1,250వ సంవత్సరంలో నిర్మించారని స్థల పురాణం. నేటికీ ఇది పెద్ద శివాలయంగా పేరుగాంచింది.

- శ్రీరాజరాజేశ్వరి బాలాత్రిపుర సుందరీ సమేత భానులింగేశ్వర స్వామి ఆలయాన్ని వందేళ్లక్రితం నిర్మించారు.
- జగన్నాథపురంలోని వీధిలో పక్కపక్కనే ఉన్న శివాలయం, రామాలయం 12వ శతాబ్దానికి చెందినవని చరిత్ర చెబుతోంది.
- ఇంద్రపాలెంలో సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయమే మందేశ్వర సుబ్రహ్మణ్యేశ్వరస్వామి. ఆలయంలో స్వామివారు పంచ శిరస్సులతో ఏకశిలా విగ్రహంగా ఉండటం ప్రత్యేకత.
- త్రేతాయుగంలో శ్రీరాముడి ప్రతిష్ఠించిన పుణ్యక్షేత్రమే తూరంగి శ్రీపార్వతి సమేత తూరంగేశ్వర స్వామి వారు.



ఇంద్రపాలెంలోని మందేశ్వర సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం

రిటర్నింగ్ అధికారులు	17	సహాయ రిటర్నింగ్ అధికారులు	17	అదనపు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు	14	ప్రిసైడింగ్ అధికారులు	250	ఇతర పోలింగ్ అధికారులు	600	సహాయ ప్రిసైడింగ్ అధికారులు	250

ఇతర పోలింగ్ అధికారులు	600	బూత్‌స్థాయి అధికారులు	250	సూక్ష్మ పరిశీలకులు	196	జోనల్ అధికారులు	8	ఆడిటర్లు	4	మోడల్‌కోడ్ బృందాలు	4	ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు	4	స్టాటిక్ సర్వైవల్ బృందాలు	4

పై సిబ్బంది కాకుండా బందోబస్తుకు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. సమస్యాత్మక కేంద్రాలపై దృష్టిపెట్టి అదనపు సిబ్బందిని నియమిస్తారు. ఇలా ఈసారి ఎన్నికలకు మూడు వేల మంది పోలీసులు రక్షణకు సిద్ధమవుతున్నారు.

మహాక్రతువులో మేము సైతం

ఎన్నికల నిర్వహణ ఖర్చు రూ.అర కోటి

ఒకటి... రెండు... కాదు 48 డివిజన్లకు ఎన్నికలు.. బరిలో 241 మంది అభ్యర్థులు... 196 పోలింగ్ కేంద్రాలు.. ఇందులో మళ్లీ సమస్యలు. ఇవన్నీ దాటుకుని ఎన్నికలు ప్రశాంతంగా... ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జరిపించడం వెనుక ఉద్యోగుల కృషి ఎంతో ఉంటుంది. ఇదో పెద్ద క్రతువు... ఓ యజ్ఞం చేసినట్టే. ఇంతటి కార్యక్రమానికి అధికారుల సన్నద్ధత ఏమిటి... ఈ ఖర్చు అంతటికీ నిధులు ఎక్కడ్నుంచి వస్తాయి... ఎలా ఖర్చుచేస్తారు... ఆ విశేషాలు తెలుసుకుందాం రండి.

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

పోలింగ్ నిర్వహణకు శిక్షణ... తర్వాత నిర్వహణ... ఈవీఎం పరిశీలన, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు.. ఓట్ల లెక్కింపు ఇవన్నీ అధికారులు, సిబ్బందికి కత్తిమీద సామే. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం ఈ దిశగా సర్వం సన్నద్ధం చేస్తోంది. ఈనెల 29న ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. ఈవీఎంల వినియోగంపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎన్నికల సహాయ అధికారిగా మున్సిపల్ కమిషనర్ అలీంబాషా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.




ఓటింగ్ విధానంపై శిక్షణ పొందుతున్న సిబ్బంది, ఈవీఎంలను పెట్టెలో భద్రపరుస్తూ...

సిబ్బంది నియామకం ఇలా...

ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులు, జోనల్ అధికారులు, ప్రవర్తనా నియమావళి అమలు బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైవల్ బృందాలు, బూత్ స్థాయి అధికారులు, వెబ్‌కాస్టింగ్ నిర్వహణ సిబ్బందిని ఇలా ఎంతో మంది తమతమ స్థాయిలో విధులు నిర్వర్తిస్తారు. వీరుకాకుండా రిజర్వులో మరికొంతమంది సిబ్బంది ఉంటారు. ఇలా ఈసారి మన కార్పొరేషన్ ఎన్నికలకు మొత్తం 1,400 మంది వరకూ విధులు నిర్వహించనున్నారు.

కేంద్రాల్లో నిశిత పరిశీలన...


మొత్తం 196 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ విధానం అమలు చేయనున్నారు. పోలింగ్ సరళిని, అక్కడి పరిస్థితి ఆన్‌లైన్‌లో ప్రత్యక్షంగా వీక్షించటానికి ఈ విధానం అమలు చేస్తున్నారు. గతంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే ఇటువంటి నిఘా పెట్టేవారు. ఇప్పుడు అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిఘా కెమెరాలతో వెబ్‌కాస్టింగ్ విధానం అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ప్రతిపాదించిన రెండు సంస్థలు వెబ్‌కాస్టింగ్ విధానాన్ని అమలు చేయనున్నాయి. దీని కోసం మరో 200 మంది సిబ్బంది రానున్నారు.

ఎన్నికలకు రూ.50 లక్షల బడ్జెట్

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణ నిమిత్తం రూ.50 లక్షల బడ్జెట్ కేటాయించారు. ఏటా నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్‌లో ఎన్నికల నిర్వహణ ఖర్చు నిమిత్తం కేటాయింపులు చేస్తారు. గత కొన్నేళ్లుగా నగరపాలక సంస్థకు ఎన్నికలు లేకపోవడంతో 2017-18 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఎన్నికల నిర్వహణ పద్దు చూపలేదు. న్యాయస్థానం నిర్ణయంతో అకస్మాతుగా ఎన్నికలు రావడంతో అధికారులు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి కార్తికేయ మిశ్రా నుంచి బడ్జెట్ కేటాయింపు ఉత్తర్వులు తీసుకున్నారు. రూ.50 లక్షలు ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించారు.

వొమ్మగారూ... ఈ వారం రానండి!

పిన్ని గారూ... మాపనమ్మాయి మూడు రోజులుగా రావడం లేదు... మీ పనమ్మాయి వస్తే కాస్త ఇలా పంపించరూ.. నాకే చెప్పమ్మా... మా పనమ్మాయి కూడా మూడు రోజులుగా వస్తేగా...



ఇవీ నగరంలో అపార్టుమెంట్లలో వినిపిస్తున్న మాటలు. ఎన్నికల సందడి దేవుడెరుగు... ఇంట్లో పరిస్థితి చూసి ఇల్లాలికి బెంగపట్టుకుంటోంది. 'అమ్మా స్కూల్‌కి టైం అయిపోతోంది.. టిఫిన్ పెట్టు...' అని చింటూ గాబరా పెడుతుంటే 'కంగారు పడకురా పనిపిల్ల రాక మూడు రోజులుగా ఒక్కదాన్నే యంత్రంలా పనిచేస్తున్నా. చూస్తున్నావ్‌గా' అంటూ ఆ తల్లి సర్దిచెబుతోంది. ఏమోయ్.. క్యారియర్ రెడీ అయ్యిందా... అన్న శ్రీవారి పిలుపు అందుకుని.. 'ఏవండీ... ఈ రోజుకు లంచ్ ఆఫీసులోనో, బయటో చేసేయండి'... అంటూ నిర్మొహమాటంగా చెబుతోంది. ఏం చేస్తాం వారి కష్టాలు వారివి.

ఇన్ని కష్టాలు ఎందుకంటే...

కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారానికి నలుగురు వెంట నడవాలి. దీంతో కొందరు రోజువారీ నగదు ఇచ్చి పలువుర్ని ప్రచారానికి తీసుకెళ్తున్నారు. టిఫిన్, భోజనం అన్నీఅక్కడే. నగరంలో పలువురు ఇంటి పనివారు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈసారి బరిలో ఎక్కువమంది మహిళా అభ్యర్థులు ఉండడంతో వారివెంట ప్రచారానికి కూడా మహిళలనే ఎంచుకుంటున్నారు. 'కుటుంబమంతా ఈ నాలుగు రోజులు కష్టపడితేనే నాలుగు రాళ్లు వెనకేసుకోగలం... ఈ వారం పనికి రాలేను వొమ్మగారు... అని పనమ్మాయి ఢంకా కొట్టి మరీ చెప్పేస్తున్నారు. దీంతో ఇంటి కష్టాలు ఇంతింతకాదయ్యా అంటూ ఇల్లాలు వాపోతోంది.

–న్యూస్‌టుడే, గాంధీనగర్


ఓటరూ మేలుకో..

ఓటుకు నోటు తెస్తుంది చేటు
అభివృద్ధికి పడుతుంది వేటు
నువ్వు అమ్ముడు పోతే
తప్పవు నీకు అగచాట్లు
ఓ ఓటరూ మేలుకో
సరైన వ్యక్తిని ఎన్నుకో
అభివృద్ధికి బాటలు వేసుకో
భావితరాలకు ఆదర్శంగా నడుచుకో...

-అద్దేపల్లి జ్యోతి

–న్యూస్‌టుడే, గాంధీనగర్

సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలి



ఇల్లు అలకగానే పండుగ రాదు. అలాగే ఎన్నికల్లో పోటీ చేసిన వాళ్లందరూ నెగ్గరు. ఓటర్లు ఎన్నుకోవలసింది గెలుపు గుర్రాల్ని కాదు. నగరం పట్ల, ప్రత్యేకించి సంబంధిత డివిజన్ పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిని. నగర పాలక చట్టం గురించి, నిర్వహణాపరమైన అంశాల గురించి అభ్యర్థులకు పరిజ్ఞానం ఉండాలి. కార్పొరేటర్ కావడమే వీళ్ల లక్ష్యం కారాదు. డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేయాలి. నెలకోసారైనా డివిజన్ ప్రజలతో సమావేశాలు నిర్వహించి, సమస్యల్ని ప్రత్యక్షంగా తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి.

-వారణాసి శ్రీరామారావు, కాకినాడ

–న్యూస్‌టుడే, గాంధీనగర్

మా చిరునామా:

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు

ఈనాడు కార్యాలయం, హుకుంపేట, రాజమహేంద్రవరం

ఈ మెయిల్ ఐడీ: egdesk@eenadu.net



మంత్రివర్యులు మిషన్ కుట్టేశారు: 20వ డివిజన్ పార్టీ అభ్యర్థి తరపున ప్రచారంలో భాగంగా మిషన్ కుడుతున్న చినరాజప్ప



యువోత్సాహం: ఎన్నికల్లో యువతుల ప్రచారం



నాయకులం వచ్చాం: 15,16 డివిజన్ల వైకాపా ర్యాలీలో పాల్గొన్న నేతలు మోపిదేవి వెంకటరమణ, చలమలశెట్టి సునీల్‌కుమార్, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తదితరులు



ఆటాపాటా... ప్రచార బాట
బాలాజీచెరువు రోడ్డులో కళాకారుల ప్రదర్శన



పలక... ప్రచారం
5వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిని ఉమామహేశ్వరి ప్రచారం



ఓట్లతో బకెట్లు నిండాలి: 28వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పినిశెట్టి సత్యభారతి మోహన్‌కుమారి తరపున ప్రచారం



'పందానికి సై: ప్రచారంలో భాగంగా కోడిపుంజు ఎత్తుకొన్న 50వ డివిజన్ తెదేపా అభ్యర్థి

హాయ్! బుజ్జీ!!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!

టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!


- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

టీచర్: రాముా! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ **అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?**

▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ **అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.**

▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ **అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.**

▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ **అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.**

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు ☐☐
2. Beatలో తిను ☐☐☐
3. Teamలో తేనీరు ☐☐☐
4. Stageలో వయసు ☐☐☐
5. Priceలో మంచు ☐☐☐
6. Partలో కళ ☐☐☐
7. Phoneలో ఒకటి ☐☐☐
8. Earthలో చెవి ☐☐☐

- ఎస్. మహేష్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి




చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Xantus, Xerus, Xray, Xiphias, X ray fish **చిలిపి ప్రశ్న:** పది అందులోనే ఉంటాయి! **ప్రశ్నలోనే సమాధానం:** 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

కాకినాడ ఎన్నికల పరిశీలకుడు కేవీ రమణ



కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా, పక్కన ఎన్నికల పరిశీలకుడు కేవీ రమణ, ఎస్పీ విశాల్‌గున్ని

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల పరిశీలకులు కేవీ రమణ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం) తొలివిడత ర్యాండమైజేషన్(యాధృచ్ఛిక ఎంపిక) ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కేటాయించిన ఈవీఎంల్లో ఎన్నికలకు వినియోగించే వాటిని ఎంపిక చేయటానికి ఈ ప్రక్రియ నిర్వహించారు. నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి 196 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. దీనికి అనుగుణంగా 196 ఈవీఎంలను యాథృచ్ఛిక ఎంపిక ద్వారా కేటాయించారు. మరో 112 ఈవీఎంలను రిజర్వులో ఉంచటానికి ఈ విధానం ద్వారా గుర్తించారు. వీటి నంబర్లను రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఇక్కడ ఒక్కో పోలింగ్ కేంద్రాలకు ఏ నంబర్ల ఈవీఎంలు కేటాయించింది తెలిపారు. మరో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏ పోలింగ్ బూత్‌కు ఏ ఈవీఎం కేటాయిస్తున్నది తెలియజేస్తారు. దాని ప్రకారం పోలింగ్ నిర్వహించనున్నారు. తొలివిడత ర్యాండమైజేషన్‌లో ఎన్నికల పరిశీలకులు కేవీ రమణ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియామావళి ఉల్లంఘన జరిగితే ఫిర్యాదు చేయాలని కోరారు. దీని కోసం 0884-2376051 ఫోను నంబరుతో కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిశీలకుల ఫోన్ నంబరు 82475 11459కు ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలను కోరారు. బీఎస్పీ కాకినాడ నగర అధ్యక్షుడు దాసరి వెంకట్ మాట్లాడుతూ 47వ డివిజన్‌లో 65-14-5 డోర్ నంబరులో 256 ఓట్లు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. భాజపా నాయకుడు వి.శ్రీనివాసరాజు మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులు రాజకీయ పార్టీల జెండాలతో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వైకాపా నాయకులు మోహన్, జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు ప్రభుత్వ వాహనాల్లో ఎన్నికల ప్రచారాలకు వస్తున్నారని ఫిర్యాదు చేశారు. సీపీఎం నాయకులు పలివెల వీరబాబు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు కాకినాడ ఎన్నికల పూర్తయ్యే వరకూ ప్రకటించకూడదని కోరారు. అక్కడి ఫలితాలు ఈ ఎన్నికలపై ప్రభావం చూపుతాయని తెలిపారు. తెదేపా రెబల్ అభ్యర్థులను బహిష్కరించామని, రాష్ట్ర మంత్రులు ప్రైవేటు వాహనాల్లో ప్రచారానికి వస్తున్నారని తెదేపా నాయకులు మందాల గంగసూర్యనారాయణ తెలిపారు. సమావేశంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్‌గున్ని, ఎన్ఐసీ అధికారులు ఉస్మాన్, సుబ్బారావు, మార్టిన్, బాలేపల్లి మురళీధర్(కాంగ్రెస్), పైడా వెంకటనారాయణ(భాజపా), పీఎస్ నారాయణ(సీపీఐ) తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

కాకినాడ ఎన్నికల పరిశీలకులు కేవీ రమణ మంగళవారం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. గాంధీనగర్, రామారావుపేట, శ్రీనగర్, రేచర్లపేట నగరపాలక పాఠశాలలు, పీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, విద్యుత్తు అంతరాయాలు లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అలీంబాషా, నగరపాలక సంస్థ ఎస్ఈ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై శిక్షణ

కాకినాడ నగరం: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో ఉపయోగించనున్న ఈవీఎంల వినియోగంపై ఎన్నికల సిబ్బందికి మంగళవారం శిక్షణ ఇచ్చారు. రంగరాయ వైద్యకళాశాల పరీక్షల హాలులో ఈ శిక్షణ ఇచ్చారు. 196 పోలింగు బూత్‌లో నియమించిన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఏక కాలంలో వేర్వేరు హాల్లో ఈ శిక్షణ ఇచ్చారు. ఒక హాల్లో డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు, మరో హాల్లో తహసీల్దార్లు కె.నాగమల్లేశ్వరరావు, ఎల్.శివకుమార్, పి.వీరవెంకట గోపాలకృష్ణ శిక్షణాధికారులుగా హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించిన సూక్ష్మ అధికారులకు స్థానిక రంగరాయ ఆడిటోరియంలో శిక్షణ ఇచ్చారు. శిక్షణను నగరపాలక సంస్థ ఎన్నికల పరిశీలనాధికారి కె.వి.రమణ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు కార్తికేయ మిశ్రా పరిశీలించారు.

వచ్చే ఎన్నికల్లో వైకాపాకు అభ్యర్థులుండరు

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

కాకినాడ నగరం: వచ్చే ఎన్నికల నాటికి వైకాపాకు అభ్యర్థులు దొరకరని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. కాకినాడలోని తెదేపా జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీలు బొడ్డు భాస్కరరామారావు, చైతన్యరాజు తదితరులతో కలిసి పుల్లారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాకినాడ నగరాన్ని అభివృద్ధి చేసింది తామేనని ఆయన గుర్తుచేశారు. ఆకర్షణీయ పథకం ద్వారా రూ.1200 కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. వైకాపా అభివృద్ధి నిరోధకంగా తయారైందని విమర్శించారు. ప్రజలకు ఎటువంటి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందకూడదనేదే ఆ పార్టీ ఉద్దేశమన్నారు. కాకినాడకు కేంద్ర ప్రభుత్వ సాయంతో 4,608 ఇళ్లను తెచ్చామని, త్వరలోనే వాటిని నిర్మించి ప్రజలకు అందజేస్తాం. జగన్‌కు సీఎం పదవిపై ఉన్న ధ్యాస ప్రజల సమస్యల పరిష్కారంపై ఉండదని విమర్శించారు. గత పదేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత నగరపాలక సంస్థ ఎన్నికల్లో రౌడీయిజం చేసి గెలవాలని వైకాపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చంద్రబాబును ప్రజలు నమ్మారు. అందువల్లే గత ఎన్నికల్లో ఆదరించారు. అభివృద్ధిని కాంక్షించే కాకినాడ ప్రజలు కూడా అదే ఆదరణ చూపుతారని పుల్లారావు ధీమా వ్యక్తంచేశారు. అన్నివర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవటం జరుగుతోందని, త్వరలో ఆర్యవైశ్యులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. నంద్యాలలో తెదేపా గెలుస్తుంది, కాకినాడలో వైకాపా తుడుసుకుపెట్టుకుపోవడం ఖాయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, నాయకులు బోళ్ల కృష్ణమోహన్, మందాల గంగసూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



17డివిజన్లలో గెలుస్తాం: పళ్లంరాజు



2వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

సర్పవరంజంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాకినాడలో విజయం సాధించిందని, ఈ ఎన్నికల్లో కూడా కీలకపాత్ర పోషిస్తామని కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు తెలిపారు. మంగళవారం 1వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపల్లి సత్యఅనంతలక్ష్మి, 2వ డివిజన్ అభ్యర్థి పిల్లి యుగ్మావతికి మద్దతుగా పళ్లంరాజు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. 2004 నుంచి 2014 వరకు 10 సంవత్సరాలు పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ప్రజలిస్తున్న నమ్మకం, ధైర్యంతో ముందుకు సాగుతున్నామని, 17 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. రాష్ట్ర బీసీసెల్ కన్వీనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి తెదేపా కృషి

కాకినాడ నగరం: విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం ఇంకెవ్వరూ ఇవ్వలేదని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. స్థానిక సంతచెరువు నాగులకొండవారి వీధిలో విశ్వబ్రాహ్మణ సామాజిక భవనంలో మంగళవారం ఆ సామాజిక వర్గీయుల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా బుచ్చయ్యచౌదరితోపాటు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సింహాద్రి కనకాచారి, ఎమ్మెల్సీ చిక్కాలరామచంద్రరావు, స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీ శేషసాయి తదితరులు హాజరయ్యారు. సభలో బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెదేపా ప్రభుత్వమే. స్వర్ణకారులు, కమ్మరి, కంచర, వడ్రంగి తదితర కులవృత్తులపై ఆధారపడేవారికి ఆర్థికంగా తోడ్పాటునందించేందుకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాకినాడలో విశ్వబ్రాహ్మణులకు సామాజిక భవనాన్ని నిర్మించిన ఘనత కూడా తెదేపాదేనన్నారు. సంస్థ ఛైర్మన్ కనకాచారి మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ హయాం నుంచి విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని గుర్తుచేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టోజు సన్నయ్యదాసు మాట్లాడుతూ తమ సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోన్న తెదేపాకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో టీఎన్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

26న కాకినాడలో జగన్ ప్రచారం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఈనెల 26న వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తారని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి వెల్లడించారు. మంగళవారం కాకినాడలోని వైకాపా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. ఈనెల 26న ఉదయం నుంచి జగన్ కాకినాడ ప్రజలతో మమేకం అవుతారు. ఎన్నికల ప్రచార గడువు ముగిసే వరకూ ఆయన కాకినాడలో ప్రచారం చేస్తారని తెలిపారు. వినాయక చవితి కార్యక్రమంలో భక్తులు, ప్రజలు నిమగ్నమై ఉంటారని, ఎవరికీ ఇబ్బంది ఉండకూడదనే ఈనెల 26న జగన్ పర్యటనకు వస్తున్నారని తెలిపారు. తెదేపా ప్రభుత్వం కాకినాడలో డివిజన్‌కు రూ.కోటి పంపిణీ చేసి అప్రజాస్వామికంగా గెలవాలని చూస్తోందని ఆరోపించారు.

వైకాపాతోనే ఆర్యవైశ్య కార్పొరేషన్

సీఎం చంద్రబాబు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని, జగన్ అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని ఎమ్మెల్సీ కోళగట్ల వీరభద్రస్వామి అన్నారు. మూడేళ్లలో కాకినాడలో వ్యాపారులకు తెదేపా ప్రభుత్వం ఏమీ చేయలేదని అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ముత్తా శశిధర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి

ఉపాధి పద్దులు..

కాకూడదు కాకి లెక్కలు

- కొత్తగా ఏడు రిజస్టర్లు, సమాచార బోర్డులు
- పంచాయతీ కార్యదర్శులతోపాటు ఎంపీడీవోలూ బాధ్యులే



సీతానగరం మండలంలో ఉపాధి దస్త్రాల పనుల్లో ఉద్యోగులు, సిబ్బంది

న్యూస్‌టుడే, సీతానగరం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల్లో పారదర్శకత, పర్యవేక్షణ కొరవడడంతో అవినీతీ, అక్రమాలకు కొదువ ఉండడం లేదు. జిల్లాలో ఏటా నిర్వహించే సామాజిక తనిఖీ ప్రజావేదికల్లో రూ. కోట్లలో అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరం మండలంలోని మారుమూల ప్రాంతాల్లో రైతులకు మొక్కలు ఇవ్వకుండానే నాటినట్లుగా చూపిస్తూ అప్పట్లో సుమారు రూ. 2 కోట్లు స్వాహా చేయడంతో కొద్ది మంది ఉద్యోగులు జైలుకు కూడా వెళ్లారు. కిర్లంపూడి, ప్రత్తిపాడు తదితర ప్రాంతాల్లో జరిగిన ఉపాధి పనుల్లో కొంత సొమ్ము స్వాహా కావడంతో విచారణ కూడా నిర్వహించారు. ఇలా కొన్ని అక్రమాలు బయటపడుతుంటే.. వెలుగులోకి రాకుండా ఎంతో అవినీతి జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ఉపాధి హామీ పనులపై ఏ శాఖా తనకు సంబంధం లేదన్నట్లు వ్యవహరించడం పరిపాటిగా మారింది. ఈ పనులకు ఎంపీడీవోలను పర్యవేక్షకులుగా నియమించినా వారికుండే పని ఒత్తిడితో దస్త్రాలపై సంతకాలకే పరిమితమవుతున్నారు.

జిల్లా సమాచారం

శ్రమ శక్తి సంఘాలు	: 45,542
జాబ్‌కార్డులు	: 3,51,641
వేతనదారులు	: 7,62,501
నిధులు కేటాయింపు ఏటా సుమారు	: రూ.500 కోట్లు
సగటు వేతనం సరాసరి	: రూ.161



తాళ్లరేవు మండలంలో కొత్తగా చేపట్టిన ఏడు రిజిస్టర్లను పరిశీలిస్తున్న డ్వామా పీడీ రాజకుమారి

ఇప్పటి వరకూ లేని ఓ రిజిస్టర్

ఉపాధి పథకంలో వచ్చే అక్రమాల గురించి అధికారులకు ఫిర్యాదు చేయడం తప్ప వాటిపై ఎటువంటి చర్యలు ఉండేవి కావు. ఇక నుంచి ఫిర్యాదులపై ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేశారు. అందులో ప్రతి ఫిర్యాదు నమోదు చేయాల్సిందే. కూలీలకు డబ్బులు రావడం లేదని, కొలతలు సరిగ్గా తీయకపోవడం, మస్తర్లు వేయడం లేదని, పని చేసే చోట సదుపాయాలు కల్పించడం లేదనే ఫిర్యాదులు వేతనదారులు వినిపించినా గతంలో అవి గాల్లో కలిసిపోయేవి. వీటికి తోడు క్షేత్రసహాయలు వేతనదారుల నుంచి సొమ్ము వసూలు చేయడం, జాబ్‌కార్డులకు కూడా డబ్బులు తీసుకోవడం, మస్తర్ల మాయాజాలంతో సొమ్ములు మింగేయడం తదితర ఆరోపణలు వస్తూనే ఉంటున్నాయి. గతేడాది సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం క్షేత్రసహాయకుడు జాబ్‌కార్డులిచ్చేందుకు పైసలు వసూలు చేశారంటూ సామాజిక తనిఖీలో మహిళలు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు. ఈ కొత్త రిజిస్టర్ల విధానంలో ఆరోపణలు వస్తే అక్కడ విచారణ జరిపి ఎటువంటి చర్యలు తీసుకున్నారో వాటి వివరాలు తెలియజేసేలా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిందే. దీంతోపాటు పంచాయతీ పరిధిలో ఎటువంటి పనులు చేపట్టినా ముందుగా పంచాయతీ కార్యదర్శికి తెలిసేలా నిబంధన తీసుకొచ్చారు. పనుల గురించి పట్టించుకోని కార్యదర్శులపై కూడా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారు. పంచాయతీ పరిధిలో ఉపాధి పనులు పర్యవేక్షించి పథకంలో లోపాలు ఉంటే వెంటనే కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లాలి. లేకపోతే కార్యదర్శి, ఎంపీడీవోలను బాధ్యులను చేయనున్నారు.

పనుల వివరాలతో ప్రదర్శన

ఉపాధి పథకంలో చేపట్టిన పనుల వివరాలను ఏడు రిజిస్టర్లల్లో నమోదు చేయడంతోపాటు పనులు జరిగే ప్రదేశాల్లో వీటిని ప్రదర్శించాలి. మట్టి పనులు, చెరువుల పూడికతీత, గట్ల పెంపు, తుప్పల తొలగింపు, సీసీ రహదారులు, పంట కాలువలు, శ్మశాన వాటికల అభివృద్ధి, చెక్‌డ్యామ్‌లు, మొక్కల పెంపకం తదితర పనులు ఉపాధి నిధులతో చేపడుతున్న సమయంలో ప్రతి పైసా లెక్క చెప్పాల్సిందే. చేపట్టిన పనులకు ఎంత ఖర్చుపెట్టారు, అంచనా విలువ ఎంత, వేతనదారులకు చెల్లింపులతో సహా బోర్డుపై స్పష్టంగా రాసి వాటినే అక్కడ ప్రదర్శించాలి. ఈ విధానం ఎప్పటి నుంచో పాటించాలని చెబుతున్నా జిల్లాలో ఆచరించడం లేదు. అయితే కేంద్ర బృందం ఏడు రిజిస్టర్ల నమోదుతో పాటు ప్రచారబోర్డులను పరిశీలించిన తర్వాతే ఉపాధి పనితీరుపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందించనున్నారు. దాంతో ఉపాధి ఉద్యోగులు గోడ కనబడితే చాలు ఉపాధి అంకెలతో నింపేస్తున్నారు. కొన్నిచోట్ల అయితే గోడలపై బోర్డులు రాసేందుకు ఇంటి యజమానుల అనుమతి కోరుతూ వారిని ప్రాధేయపడుతున్నారు.

ఇక ఏడు రిజిస్టర్లు తప్పనిసరి

ఉపాధి పథకంలో జరిగే ఏ చిన్నపనైనా ఇక నుంచి రిజిస్టర్లల్లో నమోదు కావాల్సిందే. గ్రామస్థాయి, మండల స్థాయిలో నిర్వహించే పనుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సిందే.. ఉపాధి పనులను పంచాయతీ కార్యదర్శితోపాటు, ఎంపీడీవో పర్యవేక్షించాలి. కొత్తగా నిర్వహించాల్సిన ఏడు రిజిస్టర్లను ఆయా మండలాల ఎంపీడీవోల ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి అందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో క్షేత్ర సహాయకుడు వీటిని పూర్తిచేయాల్సి ఉంటుంది. అవసరమైతే దస్త్రాలను నింపాలి.

- జాబ్‌కార్డుల వివరాలు, వారికి కల్పించిన ఉపాధి
- గ్రామసభ వివరాలు, సామాజిక తనిఖీ అంశాలు
- పనికి డిమాండ్, కేటాయించిన పనుల వివరాలు, వేతనచెల్లింపులు
- పని వివరాల నమోదు, ఎంఐఎస్ నుంచి ప్రింట్ తీసుకుని 3 నెలలకోసారి భౌతిక రిజిస్టర్‌లో అంటించాలి.
- స్థిరాస్తుల రిజిస్టర్
- ఫిర్యాదుల నమోదు
- మెటీరియల్ రిజిస్టర్

ఈ ఏడు రిజిస్టర్లల్లో అవసరమైన సమాచారం నమోదు చేసేందుకు జిల్లా అంతటా ఉపాధి ఉద్యోగులు శ్రమిస్తున్నారు. ఈ వారంలోనే కేంద్ర ప్రభుత్వ బృందం జిల్లాలో పనుల పరిశీలనకు వస్తుండడంతో ఈ సమాచారం పూర్తి చేసేలా రేయింబవళ్లు ఉపాధి ఉద్యోగులు కార్యాలయాల వద్దే ఉంటున్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

ఉపాధి హామీ పథకంలో జరిగే పనులు పారదర్శకంగా ఉండేలా ఏడు రిజిస్టర్లలో వివరాలు నమోదు చేసేలా ఉపాధి హామీ ఉద్యోగులను సమాయత్తం చేశాం. వీటి నిర్వహణపై క్షేత్ర స్థాయి, మండల స్థాయిలో అధికార యంత్రాంగంతోనూ దిగువ ఉద్యోగులతో మాట్లాడి కార్యాచరణ ప్రణాళిక ఇచ్చాం. ఇప్పటికే 82 శాతం దస్త్రాలను పూర్తి చేశారు. అన్ని మండలాల్లో పర్యవేక్షణ చేస్తున్నాం. వీటితోపాటు పనులు చేసిన చోట సమాచార బోర్డు పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. వీటి నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు.

—జి.రాజకుమారి, పథక సంచాలకులు,
జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)

జిల్లాలో ముగ్గురు ఏపీఎంల సస్పెన్షన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు విభాగంలో పనిచేస్తున్న ముగ్గురు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల(ఏపీఎం)ను సస్పెండ్ చేస్తూ మంగళవారం పీడీ ఎస్.మల్లిబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని పేర్కొంటూ ఈ ముగ్గురిపై వేటు వేశారు. పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు, ఉద్యాన పంటలకు ప్రోత్సాహం, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించే కార్యక్రమాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించారని రంగపేట ఏపీఎం కె.వెర్రినాయుడు, అనపర్తి ఏపీఎం ఎ.నారాయణ, రౌతులపూడి ఏపీఎం వి.రమణకుమారిలను సస్పెండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉన్నతి పథకంలో అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న మరికొందరు ఏపీఎంలపై వేటుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.

రహదారిపై అంబులెన్స్ దగ్ధం



రహదారిపై దగ్ధమవుతున్న అంబులెన్స్

మోతుగూడెం, చింతూరు, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం నుంచి మారేడుమిల్లి వెళుతున్న ఓ అంబులెన్స్ మంగళవారం సాయంత్రం చింతూరు మండలం లక్కవరం జంక్షన్ వద్ద దగ్ధమైంది. ప్రమాదానికి ముందు ఆ వాహనాన్ని ఇద్దరు వ్యక్తులు మరమ్మతులు చేస్తున్నట్లు ఆ మార్గంలో వెళ్లిన కొందరు చెప్పారు. ప్రమాదం తరువాత వారిద్దరూ ఓ ఆటోలో వెళ్లిపోవడంతో ప్రమాదానికి కారణాలు తెలియలేదు. దీనిపై ఫిర్యాదు అందలేదని మోతుగూడెం పోలీసులు తెలిపారు.

ఉద్యమాన్ని తక్కువచేసి చూపుతున్న ప్రభుత్వం

మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం



కిర్లంపూడిలో ఐకాస, కాపుసంఘాల నాయకులు, మహిళలతో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కాపు ఉద్యమాన్ని తక్కువచేసి చూపుతూ తప్పుడు నివేదికల భ్రమలో రాష్ట్రముఖ్యమంత్రి ఉన్నారని, ప్రభుత్వం వాస్తవాలను గుర్తించేలా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేద్దామని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. మంగళవారం కిర్లంపూడిలో 28వ రోజు ఐకాస, కాపుసంఘాల నాయకులు మహిళలతో ముద్రగడ పాదయాత్రకు బయలుదేరారు. వారిని గేటువద్ద పోలీసు అధికారులు అడ్డగించారు. దీంతో వారు అక్కడే ఉదయం నుంచి సాయంత్రం వరకు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు, వివిధ జిల్లాల కాపుసంఘాల నాయకులు కిర్లంపూడి వచ్చి ముద్రగడకు సంఘీభావం ప్రకటించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మాజీ ఛైర్మన్ ఆకాశం శ్రీరామచంద్రమూర్తి, కోనసీమ కాపు ఐకాస అధ్యక్షుడు కలవకొలను తాతాజీ, రాష్ట్ర కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రావి శ్రీనివాస్, పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు, విప్పర్రు, పెరవరలి, ఉండ్రాజవరం మండలాలకు చెందిన కాపుసంఘాల నాయకులు కిర్లంపూడి చేరుకుని ముద్రగడకు సంఘీభావం ప్రకటించారు. గొల్లప్రోలు మండలం బి.ప్రత్తిపాడు.భోగాపురం గ్రామాలకు చెందిన కాపుసంఘాల నాయకులు, మహిళలు తరలివచ్చి ముద్రగడకు మద్దతు తెలిపారు. ప్రత్తిపాడు మండలం చిన్నఏలూరుకు చెందిన దాడిశెట్టి నూకాపతి ఆధ్వర్యంలో కాపుసంఘాల నాయకులు, మహిళలు శిబిరంలో సాయంత్రం వరకు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. రాజుపాలెం, కిర్లంపూడి తదితర ప్రాంతాలలో ప్రధాన రహదారిపై కాపుసంఘాల నాయకులు, మహిళలు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉద్యమంలో మహిళలు పాత్ర ఎక్కువగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకాస నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, ఆరేటి ప్రకాష్, గుండా వెంకటరమణ, గౌతు స్వామి, గోపు అచ్యుతరామయ్య, తుమ్మలపల్లి రమేష్, తదితరులు మాట్లాడారు.



రాజుపాలెం గ్రామంలో ర.భ.రోడ్డుపై బైఠాయించిన మహిళలు, కాపుసంఘాల సభ్యులు.




సిబ్బందికి అవగాహన కలుగజేస్తున్న సీఎండీ నాయక్, పక్కన డైరెక్టర్లు

నగదు రహిత విద్యుత్తు బిల్లుల చెల్లింపుపై అవగాహన

గురుద్వారా, న్యూస్‌టుడే : విద్యుత్తు బిల్లులను చెల్లించేందుకు ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానమైన బీహెచ్ఐఎం - యూపీఐ, భారత్‌క్యూఆర్ యాప్‌లకు విస్తృత ప్రచారం కల్పించాలని సంస్థ సిబ్బందికి సీఎండీ ఎంఎం నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం గురుద్వారా దరి కార్పొరేట్ కార్యాలయంలో ఏటీసీ భవనంలో సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి ఈఆర్వో, రెవెన్యూ, క్యాషియర్లకు ఇచ్చిన శిక్షణలో సీఎండీ మాట్లాడారు. విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. సులభతరంగా, సమయం వృథా కాకుండా విద్యుత్ బిల్లులను చెల్లించే విధానాల్ని వినియోగదారులకు తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు చెల్లింపులు వంద శాతం నగదు రహితంగా జరగాలనే ఉద్దేశంతో ఈ యాప్‌లను ప్రారంభించామన్నారు. వీటిని వినియోగదారులు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్ని ఏవో, ఏఏవో, జేఏవో కిందిస్థాయి సిబ్బంది వరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ యాప్‌లను వినియోగించుకునే విధానాలపై సందేహాలున్న వినియోగదారులు సంస్థ కాల్ సెంటర్ నెంబర్ 1912కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. డైరెక్టర్లు టీవీఎస్ చంద్రశేఖర్, సీజీఎం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అరటి మార్కెట్‌కు చవితి కళ

అంబాజీపేట, న్యూస్‌టుడే : వినాయక చవితి ప్రభావం అరటి మార్కెట్‌పై కనిపిస్తోంది. ధరలు బాగా పెరిగాయి. దీంతో రైతులు, వ్యాపారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఇతర జిల్లాలకు అంబాజీపేట అరటి మార్కెట్ నుంచి ఎగుమతులు జోరందుకున్నాయి. కర్పూర, చక్రకేళీ, పచ్చ అరటి, అమృతపాణి వంటి రకాలతో పాటు కూర అరటి(బొంత)కు కూడా మంచి డిమాండు పలకడంతో ధరల పెరుగుదలకు అవకాశం కలిగింది. అంబాజీపేట అరటి మార్కెట్‌కు అంబాజీపేట, పి.గన్నవరం, అయినవిల్లి, అమలాపురం గ్రామీణం మండలాల నుంచి రైతులు సైకిళ్లపై అరటి గెలలను తీసుకు వచ్చి ఇక్కడ విక్రయిస్తారు. ఈ ఏడాది జూన్ నెలలో వీచిన బారీ గాలులు, వర్షాలకు అరటి తోటలు ధ్వంసమయ్యాయి. దీంతో ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. ముఖ్యంగా కర్పూర రకం అరటి తోటలు నేలమట్టమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ రకం గెలలకు కొరత వచ్చింది. వినాయక చవితికి గణనాధుడికి పూజలకు ఈ కర్పూర రకం అరటి పండ్లనే ఆధికంగా వినియోగిస్తారు. ఈ కారణంగానే వీటికి డిమాండు వచ్చింది. పి.గన్నవరం మండలంలో 2,235 ఎకరాలు, అయినవిల్లి మండలంలో 1,630, అంబాజీపేట మండలంలో 3,345 అమలాపురం మండలంలో 430 ఎకరాలలో అరటి సాగవుతోంది. వీటిలో 60 శాతం పైబడి తోటలు పడిపోవటంతో ఇప్పుడు అరటి గెలలకు డిమాండు వచ్చింది. ప్రస్తుతం అంబాజీపేట అరటి మార్కెట్లో కర్పూర రకం గెల ఒకటి రూ.500 పలుకుతోంది. గత నెలలో దీని ధర రూ.200 మాత్రమే ఉంది. అలాగే చక్రకేళి రకం గెల రూ. 200 నుంచి 350 వరకు పెరిగింది. పచ్చ అరటి రూ.150 నుంచి రూ.350లకు చేరింది. అమృతపాణి రకం కూడా ఆదేబాటలో పయనిస్తోంది. గెల ఒక్కటి రూ.350 పలుకుతుంది. కూర అరటి గెల రూ.150 నుంచి రూ.220లకు చేరింది. గాలులు, వర్షాల సమయంలో పంట కొంత మేర నష్టపోయామని, ఆ నష్టం ఇప్పుడు భర్తీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని రైతులు అంటున్నారు.



అంబాజీపేట అరటి మార్కెట్లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న కర్పూర రకం గెలలు

గ్రామీణ డాక్ సేవక్‌ల ధర్నా

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కమలేష్ చంద్ర కమిటీ వేతన సిఫార్సులను తక్షణం అమలు చేయాలని కోరుతూ గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు రాజమహేంద్రవరం డివిజన్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవక్‌లకు 7వ వేతన కమిషన్, గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్, వీఆర్ఎస్‌లకు సంబంధించిన కమలేష్ చంద్ర కమిటీ గత ఏడాది నవంబర్‌లోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసినా ఇంత వరకు అమలు చేయలేదని తెలిపారు. 7వ వేతన కమిషన్‌తోపాటు జీడీఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, పింఛన్ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు పి.శ్రీనివాస్, కార్యదర్శి ముచ్చు రమణ, రామచంద్రపురం బ్రాంచి కార్యదర్శి ఎం.శ్రీనివాస్, పి.భూలోకం, బి.రాంబాబు, బి. హెచ్.ఎన్.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరం డివిజన్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు

ఉప ప్రణాళిక నిధులతో దళితవాడల అభివృద్ధి

మంత్రి అయ్యన్నపాత్రుడు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఎస్సీ ఉప ప్రణాళిక నిధులను సక్రమంగా వినియోగించటం ద్వారా దళితవాడలను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. కాకినాడ తెదేపా జిల్లా కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక పర్యవేక్షణ కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్‌బాబు రూపొందించిన కరపత్రాన్ని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుతో కలిసి అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ.9,842 కోట్లు, ఎస్టీ ఉప ప్రణాళిక కింద రూ.3,542 కోట్లు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఉప ప్రణాళిక నిధులతో దళిత వాడల్లో పెద్దఎత్తున సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అఖిల భారత సర్వీసులకు ఎంపికయ్యేందుకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అంబేడ్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశీ విద్యకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఇన్ని జరుగుతున్నా గడచిన మూడేళ్లలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని ప్రతిపక్షాలు ప్రభుత్వం దుష్ప్రచారాన్ని సాగిస్తున్నాయని అయ్యన్న పాత్రుడు మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక పర్యవేక్షక కమిటీ సభ్యుడు స్టాలిన్‌బాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఉప ప్రణాళిక నిధులు రూ.53కోట్లతో రోడ్లు, కాలువలు వంటి మౌలికసదుపాయాలకల్పనకు వ్యయం చేసిందని వివరించారు. రేచర్లపేట, స్వర్ణాంధ్రకాలనీ, ఎల్విన్‌పేట, కచ్చేరిపేట, స్వామినగర్, గోగుదానయ్యపేట, అన్నమ్మఘాటీ ప్రాంతాలలో ఈ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క కాకినాడ నగరంలోనే 568 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి పథకాల కింద రూ.6.54 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, నాయకులు ఇందుకూరి నరసింహారాజు, తదితరులు పాల్గొన్నారు.



ఉప ప్రణాళిక నిధుల కేటాయింపు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు యనమల, అయ్యన్నపాత్రుడు, జిల్లా తెదేపా అధ్యక్షుడు రాంబాబు తదితరులు

అర్చక సంఘం అభివృద్ధికి కృషి

జి.మామిడాడ (పెదపూడి), న్యూస్‌టుడే: అర్చక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం పెదపూడిలో జరిగిన ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ (అర్చక) సంఘ ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. అర్చకుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందన్నారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలో ఉన్న సమయంలోనే అర్చకులకు వివిధ వసతులు కల్పించడం జరిగిందన్నారు. అర్చకులు విశ్రాంతి తీసుకోవడానికి భవనం ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అర్చకుల సమస్యలు తీర్చి వారిని అన్ని విధాల ఆదుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ఆదిశైవ సంఘం అధ్యక్షుడు మురమళ్ళ రాంబాబు మంత్రులకు వినతిపత్రం అందజేశారు. అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి, మాడుగుల మాజీ శాసనసభ్యుడు రామానాయుడు, సర్పంచి సబ్బెళ్ల మైనర్‌రెడ్డి పాల్గొన్నారు.



జి.మామిడాడలో అర్చక సంఘం సమావేశంలో హోమం వద్ద పూజలు నిర్వహిస్తున్న మంత్రులు అయ్యన్నపాత్రుడు, మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి

ఆలయాల ప్రగతికి మూలం అర్చకులే

ఆలయాల అభివృద్ధికి మూల కారణం అర్చకులేనని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య అన్నారు. మంగళవారం పెదపూడి మండలం జి.మామిడాడలో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ (అర్చక) సంఘం ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో 22 వేల మంది అర్చకులుగా పనిచేస్తున్నారన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తెదేపా ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ప్రభుత్వం రూ. 250 కోట్లు కేటాయించిందని, దీన్ని ముఖ్యమంత్రి రూ.500 కోట్లకు పెంచడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. కార్పొరేషన్ ద్వారా 13 జిల్లాల్లో ఉన్న అర్చకుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వాలు అర్చకుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆదిశైవ సంఘం అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామశర్మ (మురమళ్ళ రాంబాబు) మాట్లాడుతూ అర్చకులు చేసే సేవకు కనీసం రూ.20 వేల వేతనం ఇవ్వాలన్నారు. అర్చకులకు ఆరోగ్య కార్డులు, సర్వీసు రూల్స్ విడుదల చేయాలని, అర్చక కుటుంబాలలో ఆంగ్ల విద్య అభ్యసించిన వారికి దేవాలయ ఉద్యోగాలలో అవకాశాలు ఇవ్వాలన్నారు. సంఘం జిల్లా సమన్వయకర్త రాణి శ్రీనివాసు, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం డైరెక్టరు దువ్వూరి సురేష్, నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ ఆనందసూర్య

పదోతరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' – 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' – 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- వ్యవధి: ఏడాది.
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: *31 ఆగస్టు*

వెబ్‌సైట్: www.bheledn.com

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)
- అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు
- చివరి తేదీ: **2 సెప్టెంబరు**
- వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 32.
- రిజిస్ట్రార్ - 1.
- సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- జూనియర్ ఇంజినీర్ - 3.
- స్టాఫ్ నర్స్ - 4
- జూనియర్ టెక్నీషియన్ - 12.
- జూనియర్ అసిస్టెంట్ - 10.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: www.iitm.ac.in

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
- ★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 15116
- జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- పట్వారీ - 140
- లీగల్ అసిస్టెంట్ - 13
- స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ప్రైమరీ టీచర్ - 4366
- స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- డ్రాయింగ్ టీచర్ - 295
- డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- మ్యూజిక్ టీచర్ - 46
- దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.
- చివరి తేదీ: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: dsssonline.nic.in

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005
- వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: 16
- టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: ***31 ఆగస్టు***

వెబ్‌సైట్: www.tiss.edu

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 36
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- చివరి తేదీ: ***6 సెప్టెంబరు***

వెబ్‌సైట్: www.nationalfertilizers.com

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- సీట్ల సంఖ్య: 23.
- అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు
- చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: www.skltshu.ac.in

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి. లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
- హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.
- ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



- పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- చివరి తేదీ: ***4 సెప్టెంబరు***

వెబ్‌సైట్: dme.ap.nic.in



ప్రధానాలయం వద్ద భద్రతా ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న పనులు

దేవస్థానంలో భద్రతా ఏర్పాట్లపై దృష్టి

అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా భక్తులతో కిక్కిరిసి ఉండే ప్రధానాలయం, యంత్రాలయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా అనుకోని అగ్నిప్రమాదం జరిగితే తక్షణం నివారణ చర్యలు ప్రారంభించేలా ప్రత్యేక పైప్‌లైన్లు అమర్చుతున్నారు. ప్రధాన బోర్లకు ఆయా పైపులైన్లను అనుసంధానం చేస్తూ రెండంతస్తుల్లో ఉన్న ఆలయ ప్రాంగణాలకు అత్యవసర సమయాల్లో నీటిని పూర్తి స్థాయిలో వెదజల్లేలా వ్యవస్థను సిద్ధం చేస్తున్నారు. ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే నీటిగొట్టాల ద్వారా అదుపు చేయడం, దీంతో పాటు నీటిని వెదజల్లే విధంగా ప్రత్యేక పరికరాలు అయిదు చోట్ల అందుబాటులోకి తీసుకువస్తున్నారు. మరో 10 రోజుల్లో పనులు పూర్తయ్యే అవకాశమున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

మెట్ల మార్గం వెడల్పు చేయాలని భావించి..

ప్రధానాలయం నుంచి యంత్రాలయంలోకి దిగే మెట్ల మార్గాన్ని వెడల్పు చేయాలని గతంలో భావించారు. రద్దీ సమయాల్లో ఇక్కడ ఎక్కువ మంది భక్తులు కిక్కిరిసి ఉండిపోతున్న పరిస్థితుల్లో మెట్ల మార్గంలో మార్పు చేయడంతోపాటు ఇక్కడ ద్వారాన్ని కూడా వెడల్పు చేయాలని సంకల్పించారు. అయితే తర్వాత దీని విషయమై శ్రద్ధ కనబర్చలేదు. అంతేకాకుండా భద్రతా చర్యల్లో భాగంగా మెటల్ డిటెక్టర్లు, హ్యాండ్ డిటెక్టర్లు కూడా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.



పైప్‌లైన్లు అమర్చుతున్న సిబ్బంది

రహదారి విస్తరణకు సర్వే

తొండంగి, న్యూస్‌టుడే : విశాఖపట్టణం-చెన్నై పారిశ్రామిక ప్రాంత అభివృద్ధిలో భాగంగా కాకినాడ నుంచి ఉప్పాడ, పెరుమాళ్లపురం మీదుగా అన్నవరం వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రహదారి విస్తరణ సంస్థ(ఏపీఆర్‌డీసీ) ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా(డీపీఆర్) డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రహదారి విస్తరణ సంస్థ అధికారులు సత్రా అనే కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించారు. వారు మంగళవారం నుంచి సర్వే ప్రారంభించారు. పెరుమాళ్లపురంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఇళ్లను, షాపులను కొలతలు తీసి, సర్వేచేసి వాటికి నంబర్లు ఇచ్చారు. రహదారి ఎంతవరకు వస్తుందో మార్కింగ్ ఇచ్చారు. నష్టపోయే ఇల్లు, షాపుల కొలతలను తీసుకుని రికార్డు చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్రా కన్సల్టెన్సీ సర్వే నిర్వాహకుడు పి.దేవరాజు మాట్లాడుతూ కాకినాడ నుంచి అన్నవరం వరకు రహదారి మధ్య నుంచి 25-35 మీటర్లు ఓ పక్క, మరో పక్క 25 నుంచి 35 మీటర్ల మేర సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయా గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తామన్నారు.

సృజనాత్మకత వెలికితీత

➠ యువత ఆలోచనలకు కార్యరూపం ➠ ఏఐసీటీఈ ఆధ్వర్యంలో పోటీలు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: దేశాన్ని పీడిస్తున్న సమస్యలపై చింతిస్తున్నారా? సామాజికాభివృద్ధికి కొత్త ఆలోచనలు చేస్తున్నారా? మీ ఆలోచనలకు కార్యరూపం ఇవ్వాలను కుంటున్నారా? అయితే మీ ఆలోచనలకు అండగా ప్రభుత్వ సహాయం ఉంటే... దేశంలోని యువతలోనే పరిమితమైపోతున్న సృజనకు పట్టం కట్టేందుకు భారతప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. వారి ఆలోచనలకు కార్యరూపంగా మెరుగైన ఫలితాలను సాధించేందుకు ఈ ఆలోచలను ఒకే చోటకు చేర్చి వాటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి బహుమతులను అందిస్తోంది. అంతే కాకుండా వీటి కార్యాచరణకు అవసరమయ్యే సహాయాన్ని అందిస్తోంది. మరెందుకు ఆలస్యం మీ ఆలోచనలను పంచుకోండి.

కేంద్రప్రభుత్వం యువతను ప్రోత్సహించేందుకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఆధ్వర్యంలో ఇండియా ఇన్నోవేషన్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉత్తమ సృజనపరులను గుర్తించి రివార్డులను, శిక్షణ అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం తొమ్మిదోసారి నిర్వహించే కార్యక్రమానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.

దరఖాస్తుకు చివరి తేదీ: ఈనెల 31

వివరాలకు: www.i3ciinnovation.in అనే వెబ్‌సైట్‌ను చూడాలి.



వెబ్‌సైట్ ముఖచిత్రం

ప్రాధాన్యత రంగాలు

వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రోబోటిక్స్, కృత్రిమ ఇంటెలిజెన్స్, ఆటోమొబైల్, ఐటీ, ఐటీఈఎస్ లోని వివిధ విభాగాలు, పునరుత్పాదక ఇంధనాలు, వినియోగిత ఎలక్ట్రానిక్స్, ఫుడ్ టెక్నాలజీ, నానో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, పారిశుద్ధ్యం, టెక్స్‌టైల్స్, సరకురవాణా, నీరు వంటి సుమారు 15 రంగాల్లో ఆలోచనలను పంపవచ్చు.

ఎంపిక విధానం

విద్యార్థుల నూతన ఆలోచల్లో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి వారికి ముందస్తు శిక్షణను అందిస్తారు. వీరి నుంచి 20 ఉత్తమశ్రేణి ప్రాజెక్టులను జాతీయ స్థాయిలో 13 ప్రాంతాల్లో వీరికి ప్రదర్శనకు అవకాశం ఇస్తారు. ఈ సమయంలో వారి ఆలోచనలతో రూపొందిన ప్రాజెక్టును వివరించాల్సి ఉంటుంది. అనంతరం ఉత్తమ సృజనాత్మకత ప్రదర్శించిన వారికి సహాయాన్ని అందించడంతో పాటు పెట్టుబడిదారులతో అనుసంధానం చేస్తారు.

ఇవీ నిబంధనలు

18 సంవత్సరాలు, ఆ పై వయసు గల భారతీయ విద్యార్థులు అర్హులు. వ్యక్తిగతంగాగాని, బృందం (సభ్యుల సంఖ్య 5 కు మించరాదు)గా గాని ఏర్పడి తమ ప్రాజెక్టులను తయారుచేయ వచ్చు. తమ ఆలోచనల రూపాన్ని, ప్రాజెక్టు నమూనా, నకలును 10-15 స్లైడ్ల రూపంలో పంపాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుని నుంచి రెండు కంటే ఎక్కువ అభ్యర్థనలను స్వీకరించరు.

చదువుతున్న వారూ పాల్గొనవచ్చు

ప్రతి సంవత్సరం సాధారణ డిగ్రీతోపాటు ఇంజినీరింగ్, మెడికల్, డిప్లమోలు పూర్తి చేస్తున్న విద్యార్థుల సంఖ్య సుమారు 60 వేలు. ఈ పోటీలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు.

ఓ మట్టి గణపయ్య.. నీ బంటులం మేమయ్యా!

❑ విగ్రహాల తయారీలో గాడిలంక అగ్రపథం ❑ పూర్తిగా మట్టితో తయారు చేయడంలో ప్రత్యేకత

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామంలో విగ్రహాల తయారీ ఓ కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతోంది. వినాయక చవితి, దసరా ఇలా ఏ ఉత్సవాలైనా ఇక్కడ నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన వారు వచ్చి వాటిని తీసుకెళ్తుంటారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టితో విగ్రహాలను తయారు చేయడం ఇక్కడ వారి ప్రత్యేకత. వినాయక చవితికి నాలుగు నెలలు ముందు నుంచే ఈ పనిలో నిమగ్నమై ఉంటారు. గతంలో ఈ గ్రామంలో 35 కుటుంబాల వరకూ వినాయక, అమ్మవారు, దేశనాయకులు, ఇతరుల విగ్రహాల తయారీ కేంద్రాలను నిర్వహించేవారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్. ఇతర ముడి సరకులతో తయారు చేసిన బొమ్మలు మార్కెట్‌ను ముంచెత్తడంతో ప్రస్తుతం 20 కుటుంబాలే ఈ ఉపాధిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాయి. గాడిలంక గ్రామంలో తయారు చేసే వినాయక విగ్రహాలు తెలంగాణలోని హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే వందలాది విగ్రహాలు వినాయక చవితి ఉత్సవాలకు ఆయా ప్రాంతాలకు తీసుకువెళ్లారు.



ముమ్మిడివరం మండలం గాడిలంకలో తయారు చేసని మృత్తిక గణనాథులు



ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామంలో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలకు రంగులద్దిన దృశ్యం

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరగడంతో..

పర్యావరణ పరిరక్షణపై కొంతకాలంగా ప్రజల్లో అవగాహన పెరగడంతో వినాయక చవితి ఉత్సవాలకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ఎక్కువ మంది ప్రాధాన్యతనిస్తున్నారు. గాడిలంకలో పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టి, సుద్ద, పేపర్‌ను మాత్రమే వినియోగించి విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇటీవల గాడిలంకలో మట్టితో తయారుచేసే వినాయక విగ్రహాలకు ఎక్కువ ఆర్డర్లు వస్తున్నాయని తయారీదారులు చెప్తున్నారు. ఇక్కడ తయారు చేసే విగ్రహాలు నిమజ్జన సమయంలో సులువుగా కరిగిపోయి పర్యావరణానికి ఏవిధమైన ఇబ్బందులు తలెత్తవు.

30 ఏళ్లుగా తయారు చేస్తున్నాం..

గత 30 ఏళ్లుగా ఇక్కడ విగ్రహాల తయారీని జీవనోపాధిగా చేసుకుని జీవనం సాగిస్తున్నాం. విగ్రహాల తయారీలో తొలినుంచి మట్టిని మాత్రమే వినియోగించి తయారు చేయడం అలవాటు. పోటీ ఎంత పెరిగినా.. కొంత మాకు శ్రమ ఎక్కువైనా పాత పద్ధతిలోనే తయారు చేయడానికే ప్రాధాన్యం ఇస్తున్నాం. దీని వల్ల ఇక్కడ విగ్రహాల తయారీపై అందరికీ నమ్మకం కలుగుతుంది. – కొమ్మిరెడ్డి నాగేశ్వరరావు, గాడిలంక

ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేదు..

అనాదిగా ఇక్కడ విగ్రహాల తయారీ కేంద్రాలు ఉన్నా.. ఎప్పుడూ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందలేదు. వినాయక చవితి పండుగే కాదు దసరా, ఇతర విగ్రహాల తయారీ కూడా ఇక్కడ చేపడతాం. విగ్రహాల తయారీని పరిశ్రమగా గుర్తించి ప్రోత్సాహం అందించాలి. – కె.సూర్యచంద్రరావు, గాడిలంక